


నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

గుంటూరు పల్నాడు

శనివారం 28 ఫిబ్రవరి 2026 - పేజీలు 9


## అప్పుడే మొదలైన వేసవి సెగ



### మార్చి నుండే మరింతగా ఎండలు

- పల్నాటిలో 34 డిగ్రీలకు చేరిన ఎండలు
- కొబ్బరి బోండాలు, పండ్ల రసాలతో సేదదీరుతున్న జనం

సత్తెనపల్లి, మేజర్ న్యూస్ : నిన్నమొన్నటి వరకూ మంచు, చలిగింతలతో అల్లాడిపోయిన జిల్లా వాసులు ఇప్పుడు భానుడి భగభగలకు తట్టుకోలేకపోతున్నారు. వారంరోజులుగా పగటి ఉష్ణోగ్రతల్లో మార్పులు చోటుచేసుకున్నాయి. గరిష్ట ఉష్ణోగ్రతలు కూడా

03 పేజీలో

"ఫిబ్రవరి చివరలోనే 34 డిగ్రీల నుంచి 36 వరకు పల్నాడు జిల్లాలో పలు మండలాల్లో ఉష్ణోగ్రత నమోదయింది. ఇప్పుడే ఇలా ఉంటే... ఏప్రియల్, మేలో పరిస్థితి ఏమిటో అంటూ ఆందోళన చెందుతున్నారు. అయితే మార్చి నుంచి వేసవి జాగ్రత్తలు తప్పనిసరిగా తీసుకోవాలని వైద్యులు వివరిస్తున్నారు. కాగా శని ఆదివారాలు ఎక్కువగా ఎండలు ఉంటాయని శనివారం దాదాపు 32ి నుండి 34 వరకు ఉష్ణోగ్రతలు నమోదయ్యే అవకాశం ఉందని అంటున్నారు. బంగాళాఖాతంలో ఉన్న పీడనం అంతగా బలపడకపోవడంతో ప్రస్తుతం వానలు తగ్గుతాయి అని అంటున్నారు. ఈ సండే నిజంగానే సన్ దగ్గరగా ఉండే దేగా ఉంటుందని విశాఖపట్నం వాతావరణ కేంద్రం విశాఖ తుఫాన్ హెచ్చరిక కేంద్రం అధికారులు వివరిస్తున్నారు."





## మార్చి 3న శివాలయం మూసివేత

**పెదకాకాని మేజర్ న్యూస్:** చంద్రగ్రహణం కారణంగా మార్చి 3న మంగళవారం ఉదయం 9 గంటల నుంచి ఆలయం మూసివేయనున్నట్లు పెదకాకాని శ్రీ మల్లేశ్వరస్వామి వారి దేవస్థాన కార్యనిర్వహణాధికారి గోగినేని లీలాకుమార్, పాలకమండలి ఛైర్మన్ కోసూరు

మిగతా 3

## సీఎం పర్యటన ఏర్పాట్లును పరిశీలించిన కలెక్టర్

**గుంటూరు, కలెక్టరేట్, మేజర్ న్యూస్ :** రాష్ట్ర రాజధాని అమరావతిలో మార్చి ఒకటో తేదీ సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సూర్యకాంత్, రాష్ట్ర

మిగతా 3



## రూ. 3.50 కోట్లతో తెనాలి - సిరిపురం రహదారి అభివృద్ధి పనులకు శ్రీకారం

**తెనాలి, మేజర్ న్యూస్ :** తెనాలి నియోజకవర్గంలో రహదారి మౌలిక సదుపాయాల అభివృద్ధికి మరొక కీలక అడుగు పడింది. రూ. 3.50 కోట్ల వ్యయంతో తెనాలి – సిరిపురం (వయా నేలపాడు) రహదారి అభివృద్ధి పనులకు రాష్ట్ర ఆహార, పౌం

మిగతా 3లో

## స్టీల్ బ్రిడ్జి నిర్మాణ పనులు పరిశీలన

### త్వరితగతిన పూర్తి చేసి అందుబాటులోకి తీసుకురావాలని మంత్రి నారాయణ సూచన

తాడేపల్లి, మేజర్ న్యూస్: తాడేపల్లి పట్టణంలోని కె ఎల్ రావు కాలనీ సమీపంలో బకింగ్ హామ్ కెనాల్ పై అమరావతి సీడ్ యాక్సిస్ రోడ్డు ను పాత గుంటూరు హైవే కు అనుసంధానం చేస్తూ నిర్మిస్తున్న స్టీల్ బ్రిడ్జి నిర్మాణ పనులను శుక్రవారం మున్సిపల్ శాఖ మంత్రి పి నారాయణ పరిశీలించారు. 70 కోట్ల రూపాయలతో ఈ బ్రిడ్జి నిర్మాణం కానుంది. 110 మీటర్లు పొడవు,9 మీటర్లు వెడల్పుతో నాలుగు లైన్ల రహదారిగా ఈ బ్రిడ్జి రూపుదాల్చనుంది. కాంక్రీట్ పిల్లర్లపై స్టీల్ గడ్డర్ లు ఏర్పాటు చేస్తున్న పనుల గురించి అక్కడ ఇంజనీర్లనుఅడిగి తెలుసుకున్నారు. మొత్తం 88 గడ్డర్ లకు గాను 20 గడ్డర్ ల ఏర్పాటు పూర్తయినట్లు ఇంజనీర్లు వెల్లడించారు. బ్రిడ్జి నిర్మాణం త్వరితగతిన పూర్తి చేసి అందుబాటులోకి తీసుకురావాలని మంత్రి సూచించారు. జరుగుతున్న పనులు పట్ల సంతృప్తి వ్యక్తం చేశారు.






## అయేషా మీరా అవశేషాలకు అంత్యక్రియలు పూర్తి

తెనాలి, మేజర్ న్యూస్ : ఉమ్మడి రాష్ట్రాల్లో నాడు సంచలనం రెక్కత్తించిన ఆయేషా మీరా హత్యకేసు విచారణకు సీబీఐ సేకరించిన ఆమె అవశేషాలకు శుక్రవారం తెనాలిలో అంత్యక్రియలు నిర్వహించారు. 2007 డిసెంబర్ 27 న తెనాలికి చెందిన ఆయేషా ఇబ్రహీంపట్టణంలో హాస్టల్ లో దారుణ హత్యకు గురయ్యారు. ఆమె హత్యకేసు విచారణ చేపట్టిన సీబీఐ ఆమె అవశేషాలు సేకరించి దర్యాప్తు చేపట్టింది. శుక్రవారం విజయవాడలో కె సీబీఐ కోర్టు

3 లో


## గుంటూరు వెస్ట్ మండలం ఇన్‌ఛార్జ్ తహసీల్దార్‌గా సుభాని

సూర్య ఎఫెక్ట్

**గుంటూరు మేజర్ న్యూస్:** గుంటూరు పశ్చిమ మండలం ఇన్‌ఛార్జ్ తహసీల్దార్‌గా షేక్ మహబూబ్ సుభాని శుక్రవారం బాధ్యతలు చేపట్టారు. వెళ్లిపోమంటున్న కలెక్టర్ వెళ్లనంటున్న గుంటూరు వెస్ట్ తహసిల్దార్ శీర్షికతో శుక్రవారం నేటి దినపత్రిక సూర్య పేపర్లో కథనం వెలువడిన సంగతి పాఠకులకు విధితమే. బదిలీ ఉత్తర్వులు వచ్చి 10 రోజులు గడుస్తున్నప్పటికీ వెళ్లకుండా కలెక్టర్ ఆదేశాలను పక్కన పెట్టడంతో పాటు అనేక అవినీతి ఆరోపణ ఎదుర్కొంటున్న గుంటూర్ వెస్ట్ తాసిల్దార్

మిగతా 3లో

# శివాలయం అభివృద్ధికి ప్రథమ ప్రాధాన్యం



**– రూ.60 లక్షలతో శివాలయం ముఖ ద్వారం నిర్మాణానికి శంకుస్థాపన**

**– భక్తులకు సకల సౌకర్యాలు – చైర్మన్ కోసూరి పూర్ణచంద్రరావు**



**పెదకాకాని మేజర్ న్యూస్:** గుంటూరు జిల్లా పెదకాకాని మండలం పెదకాకాని గ్రామంలో వేంచేసి ఉన్న శ్రీ గంగా భ్రమరాంబ సమేత మల్లేశ్వర స్వామి వారి ఆలయానికి రూ 60 లక్షలతో ముఖద్వారా నిర్మాణానికి శుక్రవారం భూమి పూజ కార్యక్రమం జరిగింది ఈ కార్యక్రమాన్ని పాలకమండలి చైర్మన్ కోసూరు పూర్ణచంద్రరావు పాలకమండలి సభ్యులు ఆలయ డిప్యూటీ కమిషనర్ లీలా కుమార్ దాతలు తాడేపల్లి మండలం కుంచనపల్లి గ్రామస్తులు తేనేటి వెంకటేశ్వర రెడ్డి ఆయన ధర్మపత్ని పేరమ్మ వారి కుమారులు మహేష్ రెడ్డి ఆయన ధర్మపత్ని రూప మరో కుమారుడు రాఘవరెడ్డి ఆయన ధర్మపత్ని ప్రశాంతి లతో కలిసి భూమి పూజ కార్యక్రమం శిలాఫలకం ఆవిష్కరణ నిర్వహించారు అనంతరం ఆలయ ముఖ ద్వారా నిర్మాణానికి ముందుకొచ్చిన దాతలను చైర్మన్ ఆలయ ఉప కమిషనర్ దుశ్యాలువాతో ప్రత్యేకంగా అభినందించారు స్వామివారి దివ్య దర్శనం చేయించి ప్రసాదాన్ని అందజేశారు ఈ సందర్భంగా ఆలయ చైర్మన్ కోసూరు పూర్ణచంద్ర మాట్లాడుతూ ఆలయ అభివృద్ధి కార్యక్రమాలతో పాటు స్వామివారి భక్తులకు మెరుగైన సౌకర్యాలు వేగవంతమైన దివ్యదర్శనం డిజిటల్ సేవలను అందించడంపై దృష్టి సారిస్తున్నట్లు తెలిపారు ఆలయానికి భక్తుల రద్దీ పెరిగే విధంగా సకల సౌకర్యాలు ఏర్పాటు చేయడానికి కృషి చేస్తున్నట్లు తెలిపారు దాతల సహకారంతో ఆలయ అభివృద్ధికి ప్రత్యేక కార్యక్రమాలు చేపట్టనున్నట్లు తెలిపారు భక్తులకు టెక్నాలజీ డిజిటల్ సేవల పై అవగాహన పెరిగే విధంగా మరిన్ని కార్యక్రమాలు చేపట్టనున్నట్లు తెలిపారు ఈ చర్యలన్నీ భక్తులకు అత్యుత్తమ ఆధ్యాత్మిక అనుభవాన్ని అందించడానికి అలాగే దక్షిణ భారత కాశీగా వెలుగొందుతున్న శ్రీ గంగా భ్రమరాంబ సమేత మల్లేశ్వర స్వామి వారి ఆలయాన్ని మరింత మెరుగ్గా తీర్చిదిద్దడానికి తీసుకుంటున్న చర్యలని తెలిపారు ఆలయాల అభివృద్ధికి కూటమి ప్రభుత్వం ప్రత్యేక చొరవ చూపిస్తూ, భక్తులకు మెరుగైన సౌకర్యాలు కల్పించడంపై దృష్టి సారించింది అన్నారు పాత దేవాలయాల పునరుద్ధరణ, మౌలిక సదుపాయాల కల్పన, అర్చకులకు గౌరవ వేతనం పెంపు వంటి చర్యలు చేపట్టడమే ఇందుకు నిదర్శనం అన్నారు

ప్రధాన ఆలయాల అభివృద్ధికి ప్రత్యేక ప్రణాళిక రూపొందించి, పారదర్శకంగా పనులు చేపడుతున్నట్లు తెలిపారు క్యూలైన్లు, వసతి, తాగునీరు, పరిశుభ్రత వంటి సౌకర్యాల కల్పనకు ప్రాధాన్యత ఇస్తూ పెద్ద ఆలయాలలో మాస్టర్ ప్లాన్ ద్వారా అభివృద్ధి పనులు అర్చకులు, దేవాలయ సిబ్బంది గౌరవ వేతనాలను పెంచడం ఆలయాల నిర్వహణకు నిధులు విడుదల చేయడంతో పాటు అధికారులు ధర్మకర్తల కమిటీల ద్వారా ఆలయాల అభివృద్ధి పనుల కు శ్రీకారం చుట్టినట్లు తెలిపారు ఈ కార్యక్రమంలో పాలకమండలి సభ్యులు చేబ్రోలు వెంకట భాస్కర పున్నారావు, కంభంపాటి వెంకయ్య,కొమ్మూరి మల్లికార్జున రావు, భైరపనేని ధనలక్ష్మీ , కొండలత , దూపాటి శివ శంకరరావు, వడ్లమూడి సువర్ణలక్ష్మి, వుల్లం రాజేశ్వరి, బండారు మల్లేశ్వరి, వరికూటి వీర సుధాకరరావు, బాణవత్ మంగమ్మ, పాముదుర్తి నాగలక్ష్మి, ఎక్స్ అఫిషియో సభ్యులు ధనమహేశ్వర ప్రసాదు శివాలయం మాజీ చైర్మన్లు ఆలపాటి సత్యనారాయణ దర్శి భాస్కరరావు గుంటూరు మిర్చి యార్డ్ మాజీ డైరెక్టర్ దర్శి వెంకటేశ్వరరావు పెదకాకాని మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు వలివేటి మురళీకృష్ణ గ్రామ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు కుక్కల మల్లికార్జునరావు తెలుగుదేశం పార్టీ నాయకులు డాక్టర్ శివాజీ ఆలపాటి ఉమామహేశ్వరరావు పెండ్యాల సురేష్ వలివేటి అంజయ్య కోసూరి శివరామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# పలు ప్రాంతాలలో పర్యటించిన కమిషనర్ అప్పలనాయుడు



**తెనాలి, మేజర్ న్యూస్ :** మున్సిపల్ కమీషనర్ రామా అప్పలనాయుడు పట్టణంలోని పలు ప్రాంతాల్లో ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ మొవ్వ ఏసుబాబుతో కలిసి శుక్రవారం పర్యటించారు. కంపోస్ట్ యార్డు లో జరుగుతున్న వర్మి కంపోస్టు, బయో మైనింగ్ పనులను పరిశీలించి సిబ్బందికి పలు సూచన చేశారు. ప్రాంగణంలో ఉన్న కుక్కల చికిత్స కేంద్రాన్ని పరిశీలించారు. స్థానిక తొమ్మిదో వార్డులోనీ లక్ష్మీ నగర్ కాలనీ, సాలిపేట ప్రాంతాల్లో పర్యటించి అక్కడ జరుగుతున్న పరిశుద్ధ పనులు పరిశీలించి సిబ్బందికి సూచనలు చేశారు. పారిశుద్ధ్య నిర్వహణపై అలసత్వం వహించవద్దని, ప్రతి ఇంటి నుండి తడి చెత్త, పొడి చెత్తను వేరువేరుగా సేకరించాలని సిబ్బంది సూచించారు. సేకరించిన చెత్తను ఎప్పటికప్పుడు తరలించాలని సూచించారు. కాలువలను ఎప్పటికప్పుడు శుభ్రం చేయించాలని కాలువలో పూడికను తీయించాలని ఆదేశించారు. అనంతరం మార్కెట్ సెంటర్ లోని అన్నా క్యాంటీన్ పరిశీలించి అక్కడ పనిచేస్తున్న సిబ్బందితో మాట్లాడారు. అన్న క్యాంటీన్లో శుభ్రతను పాటించాలని, ప్రజలకు ఇబ్బందులు కలగకుండా చూడాలని సిబ్బందిని ఆదేశించారు. పట్టణంలో ట్రాఫిక్ కు, దుకాణదారులకు ఇబ్బందులు కలగజేస్తున్న ఆవులను తీసుకువెళ్లి ఉంచుతున్న బుర్రిపాలెం రోడ్డులో గల ఆవుల షెడ్ ను పరిశీలించారు. ఆవులను రోడ్లపై వదిలేయవద్దని ఆవుల యజమానులకు సూచించారు. ఆవులను విచ్చలవిడిగా రోడ్లపై విడిచిపెడితే పురపాలక సంఘం ఆవుల షెడ్డు కు తరలించడం తోపాటు ఆవులను రోడ్లపై వదిలివేసే వారిపై జరిమానాలు విధించడం జరుగుతుందని తెలిపారు. ఆవులను రోడ్లపై వదిలి ప్రజలకు ఇబ్బందులు కలిగించవద్దని యజమానులకు సూచించారు. పట్టణాన్ని పరిశుభ్రంగా ఉంచడంలో అందరూ పురపాలక సంఘంనకు సహకరించాలని కమిషనర్ కోరారు. సానిటరీ ఇన్స్పెక్టర్లు, సిబ్బంది పాల్గొన్నారు.

# డ్రాయింగ్ పోటీల విజేతలకు బహుమతులు పంపిణీ



**తెనాలి, మేజర్ న్యూస్ :** రోటరీ క్లబ్ ఆఫ్ తెనాలి వైకుంటపురం ఆధ్వర్యంలో నల్లమోతు చెంచు రామానాయుడు హైస్కూల్లో జరిగిన డ్రాయింగ్ పోటీలలో గెలుపొందిన విద్యార్థినీ విద్యార్థులకు సర్టిఫికెట్లు మెమెంటోలు శుక్రవారం అందించారు. క్లబ్ అధ్యక్షులు నల్లూరి వెంకటేశ్వరరావు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో పోటీలలో మొదటి బహుమతి గెలుపొందిన చెల్లా మోహిత్ చరణ్ ద్వితీయ బహుమతి షేక్ జాస్మిన్, తృతీయ బహుమతి ఇటుకల రమ్య లకు బహుకరించటం జరిగింది. ఈ కార్యక్రమానికి రోటరీ 3150 అసిస్టెంట్ గవర్నర్ ఈదర వెంకట పూర్ణ చంద్ పాల్గొని విద్యార్థులు పోటీ తత్వం పెంచుకొని మీరు కూడా బహుమతులు గెలుచుకోవాలని, చదువుపై ఇష్టం పెంచుకుని మంచి మార్కులతో ఉత్తీర్ణులై అభివృద్ధిలోనికి రావాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో క్లబ్ కార్యదర్శి గుమ్మడి వెంకటనారాయణ, ప్రెసిడెంట్ ఎలెక్ట్ గుమ్మడి సరోజ్ బాబు (ప్రసాద్) సెక్రెటరీ ఎలెక్ట్ మల్లాది అర్జున్, డ్రాయింగ్ పోటీలను చిత్ర లేఖన ఉపాధ్యాయుడు బెల్లంకొండ వెంకట్ నిర్వహించారు.

# 10వ తరగతి విద్యార్థులకు పరీక్ష సామాగ్రి పంపిణీ

**పిడుగురాళ్ల మేజర్ న్యూస్ :** పిడుగురాళ్ల రూరల్ కేజీబీవీ పాఠశాలలో హెల్ప్ ఫౌండేషన్ ( సత్తెనపల్లి)ఆధ్వర్యంలో వాసా నవయ్య కుమార్తె వాసా ఆశాజ్యోతి (భర్త ఆదూరి నవీన్) పుట్టినరోజు సందర్భంగా 10వ తరగతి విద్యార్థులకు పరీక్ష సామాగ్రి పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపల్ బ్లెస్సి దైవ సృజన మాట్లాడుతూ.. మారుమూల ప్రాంతంలో ఉన్న కేజీబీవీని గుర్తించి ప్రతి సంవత్సరం 10వ తరగతి విద్యార్థులకు హెల్ప్ ఫౌండేషన్ వారు పరీక్ష సామాగ్రిని పంపిణీ చేయడం అభినందనీయమన్నారు. వాసా ఆశాజ్యోతి తండ్రి నవయ్య మాట్లాడుతూ చదివింది తీరిక సమయాలలో మననం చేసుకుంటూ ఉంటే మైండ్లో ఎక్కువ కాలం ఉంటుందని, ఒత్తిడికి గురికాకుండా ప్రశాంతంగా ఉంటే పరీక్షలు బాగా రాయగలరని విద్యార్థులను ఉద్దేశించి అన్నారు. హెల్ప్ ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు కంచర్ల బుల్లిబాబు మాట్లాడుతూ ప్రతి విద్యార్థి అక్షరాన్ని ఆయుధంగా మలుచుకొని ఉన్నత స్థితిలోకి రావాలన్నారు. ఈకార్యక్రమంలో జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాల లెనిన్ నగర్ ఉపాధ్యాయులు వర్ల వీరస్వామి, రాజుపాలెం మండల ఎంఆర్పిఎస్ అధ్యక్షులు దయపంగి శ్రీనివాసరావు, ఉపాధ్యాయులు దుర్గాభవాని, విద్యార్థులు ఫౌండేషన్ సభ్యులు ఓర్సు వెంకటరావుతదితరులు పాల్గొన్నారు.



# కోర్టు విధులను బహిష్కరించిన బార్ అసోసియేషన్ సభ్యులు

**బార్ అసోసియేషన్ అధ్యక్షులు.. షేక్. బాజీ సాహెబ్**



**పొన్నూరు, మేజర్ న్యూస్ :** పొన్నూరు బార్ అసోసియేషన్ న్యాయవదులు ఆధ్వర్యంలో 8వ తరగతి సాంఘీక శాస్త్రం పాఠ్య పుస్తకం లో న్యాయ వ్యవస్థలో అవినీతి అనే పాఠ్య అంశాన్ని తొలగించాలని డిమాండ్ చేస్తూ కోర్ట్ విధులను శుక్రవారం బహిష్కరిశీచి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా బార్ అసోసియేషన్ అధ్యక్షులు షేక్ బాజీ సాహెబ్ మాట్లాడుతూ 8 వ తరగతి విద్యార్థులకు న్యాయ వ్యవస్థలో అవినీతి గురించి బోధించడాన్ని తీవ్రంగా ఖండించారు.ఇది న్యాయ వ్యవస్థ అధికారాన్ని, గౌరవాన్నిదెబ్బ తీసేవిధంగా ఉంది, వ్యవస్థ ల్లో గాని, అధికారుల్లో ఉన్న అవినీతి గురించి నేషనల్ కౌన్సిల్ అఫ్ ఎడ్యుకేషన్ రీసెర్చ్ అండ్ ట్రైనింగ్ వారు విద్యార్థుల కు ఎందుకు బోధించడం లేదు అని ప్రశ్నిస్తున్నాను. ఈ అంశం ప్రచురితమైన పుస్తకాన్ని వెంటనే నిలుపుదల చేయాలి. గత కొన్ని సంవత్సరాలుగా NCCERT చర్యలు తరచుగా వివాదాస్పదంగా మారుతున్నియ, పాఠ్యంశాల్లో కొన్ని చేర్పులు, తొలగింపులతో వార్తల్లో నిలుస్తున్నదన్నారు . ముఖ్యంగా సాంఘీక శాస్త్రానికి చెందిన పాఠ్య పుస్తకాల్లో బీజజు=ు చేస్తున్న మార్పులు, చేర్పులే వివాదాలకు కారణంగా మారుతుందతాన్ని వారి పని తీరుకు నిదర్శనం, ఈ విషయమై సుప్రీం కోర్ట్ తీవ్రంగా స్పందించింది. ఈ సంఘటన కు బాధ్యులైన వారి పై క్రిమినల్ కేసు నమోదు చేసి, వారిని ఉద్యోగం నుండి సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమం లో సీనియర్ న్యాయవాదులు సదానందరావు, మగ్బుల్ బేగ్ , నక్క.కృష్ణ, బొనిగల. రాజారావు, చిల్లర. నాగరాజు,పిల్లి. విజయకుమార్,రాధకృష్ణ, ప్రకాష్, సునీల్, నన్నపనేని శ్రీనివాసు అడ్వకేట్ గుమస్తా లు పాల్గొన్నారు.

# అప్పుడే మొదలైన వేసవి సెగ

మొదటి పేజీ తరువాయి

రోజురోజుకూ పెరుగుతూ వస్తు న్నాయి. ఫిబ్రవరి చివరలో ఎలా ఉంటే రానున్న ఏప్రిల్,మే నెలలో ఎలా ఉంటుందోనని ప్రజల ఆందోళన చెందుతున్నారు.



### పండ్లరసాలకు డిమాండ్

మండుతున్న ఎండలకు ప్రజలు పండ్ల రసాలు సేవిస్తూ సేదదీరుతున్నారు. మధ్యాహ్న సమయంలో కొబ్బరి బోండం,లేదంటే పండ్ల రసాలు తాగేందుకు ఉత్సాహం చూపుతున్నారు. ప్రస్తుతం ప్రధాన రహదారులు, హైవేలపై ఎక్కడ చూసినా పండ్లు, కొబ్బరి బోండాలు అమ్మే వ్యాపారులు దర్శనమి స్తున్నారు. పట్టణంతో పాటు సత్తెనపల్లి నుండి గుంటూరు పిడుగురాళ్ల, నరసరావుపేట వెళ్లే ప్రధాన రోడ్ల పక్కన ఫ్రూట్ జ్యూస్, కొబ్బరి బోండాల దుకాణాలు వెలిశాయి. ప్రజల నుంచి డిమాండ్ పెరగడంతో ప్రస్తుతం ఒక్కో కొబ్బరి బొండం రూ.40 నుంచి రూ.50 వరకూ విక్రయిస్తున్నారు. బాటిళ్లలో రూ.80 నుంచి 100 వరకు వసూలు చేస్తున్నారు.ఇక చెరుకు రసం గ్లాసు రూ.30, పుచ్చ కాయ సైజును బట్టి రూ.50 నుంచి రూ.150 వరకు అమ్ముతున్నారు. ఖర్బూజా కోసి ప్లేట్లలో ఇస్తే ఒక్కో ప్లేటు రూ. 30 లకు అమ్మకాలు సాగిస్తున్నారు. ఇటీవల ఇలాంటి వేసవి పండ్ల బండ్లు బాగా పెరిగాయి.

### ఈ జాగ్రత్తలు పాటించండి



వేసవిలో తీసుకునే ఆహారంపైనే మన ఆరోగ్యం ఆధారపడి ఉంటుందని వైద్యులు అంటున్నారు. పుచ్చకాయ, దోస, కీరదోస, స్ట్రాబెర్రీలు, పాలకూర, బచ్చలి, ఇతర కూరగాయలతో పాటు పెరుగుతో తయారుచేసే ఆహార పదార్థాలను తీసుకోవాలి. అలాగే కొబ్బరి నీరు, నిమ్మరసం, లస్సీ వంటి పానీయాలు ఎంతో మేలు చేస్తాయి. తాజా పండ్లు, కూరగాయలు తగినంత నీరు, పోషకాలతో నిండి ఉంటాయి. వేడి వాతావరణాన్ని అధిగమించడానికి ఇవి సాయపడుతాయి. ఉదయం 11 గంటల తర్వాత సాయంత్రం నాలుగు గంటల లోపు బయటకు తిరగకుండా ఉంటేనే మంచిది. గొడుగులు తలకు టోపీ ధరించాలని వైద్యులు సూచిస్తున్నారు. **- ఆర్ శ్రీనివాసరావు, ఆయుర్వేద వైద్యులు. కోట నెమలిపురి, రాజుపాలెం మండలం**

## భారత ప్రధాన న్యాయమూర్తి కార్యక్రమం నిర్వహణకు పటిష్ట చర్యలు తీసుకోవాలి





**గుంటూరు, కలెక్టరేట్ మేజర్ న్యూస్:** రాష్ట్ర రాజధాని అమరావతిలో మార్చి 1వ తేదీన భారత ప్రదాన న్యాయమూర్తి పాల్గొనే కార్యక్రమాల నిర్వహణకు అధికారులు పటిష్ట చర్యలు తీసుకోవాలని రాష్ట్ర పురపాలక శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ సురేష్ కుమార్ తెలిపారు. భారత ప్రదాన న్యాయమూర్తి పర్యటన ఏర్పాట్లపై శుక్రవారం రాష్ట్ర సచివాలయం నుంచి రాష్ట్ర పురపాలక శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ సురేష్ కుమార్ జ్యుడీషియల్, సీఆర్డీఏ, జిల్లా కలెక్టర్, ఇతర అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మార్చి ఒకటో తేదీ సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సూర్యకాంత్ తుళ్లూరు మండలం పిచ్చుకలంకాయ పాలెం వద్ద ఎన్ 16 రోడ్డు సమీపంలో ఏ.పి జ్యుడిషియల్ అకాడమీకి, హైకోర్టు సమీపంలో ఎపి హైకోర్టు గెస్ట్ హౌస్ కు శంకుస్థాపన, హైకోర్టు జడ్జీల రెసిడెన్షియల్ ఎన్ క్లేవ్ ను లాంఛనం ప్రారంభిస్తారనన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ధీరజ్ సింగ్ ఠాకూర్, రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, పలువురు సుప్రీంకోర్టు న్యాయమూర్తులు, హైకోర్టు న్యాయమూర్తులు పాల్గొంటారని వివరించారు. కార్యక్రమం సజావుగా జరిగేలా జ్యూడిషియల్ అధికారులను సమన్వయం చేసుకుంటూ సీఆర్డీఏ, జిల్లా యంత్రాంగం, పోలీస్ అధికారులు అవసరమైన చర్యలు తీసుకోవాలన్నారు. కలెక్టరేట్ నుంచి వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్న జిల్లా కలెక్టర్ ఏ తమీమ్ అన్సారియా మాట్లాడుతూ భారత ప్రదాన న్యాయమూర్తి కార్యక్రమానికి సంబంధించిన ప్రాంతాలను శుక్రవారం క్షేత్రస్థాయిలో పరిశీలించి ఏర్పాట్లు పై అధికారులకు సూచనలు జారీ చేశామన్నారు. శంకుస్థాపన, ప్రారంభోత్సవ కార్యక్రమాలకు అవసరమైన అన్ని ఏర్పాట్లు సిద్ధం చేస్తున్నామని, అధికారులకు విధులు కేటాయించి నిరంతరం పర్యవేక్షిస్తున్నామని రాష్ట్ర పురపాలక శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ సురేష్ కుమార్ కు కలెక్టర్ తెలిపారు.

## అయేషా మీరా అవశేషాలకు అంత్యక్రియలు పూర్తి



మొదటి పేజీ తరువాయి

ఆమె అవశేషాలను తల్లిదండ్రులకు అప్పగించింది. విజయవాడ నుంచి తెనాలి తీసుకురాగా వివిఎస్ఆర్ కళాశాల వద్ద నుండి ఖబరస్థాన్ వరకు ముస్లిమ్ యువకులు కూటమి నేతలు పెద్ద ఎత్తున పాల్గొని బైక్ ర్యాలీగా వచ్చారు. గతంలో ఉన్న సమాధి దగ్గరే ఖననం చేయడానికి అన్ని ఏర్పాట్లు పూర్తి చేస్తున్నారు. ఆయేషా మీరా అంతక్రియలలో ముస్లిం మత పెద్దలు, కూటమి శ్రేణులు పెద్ద ఎత్తున పాల్గొని అంతిమ వీడ్కోలు పలికి ఘనంగా నివాళులర్పించారు. తెనాలి చెంచుపేటలోని ఖబరస్థాన్ లో ఆయేషా మీరా శరీర అవశేషాలను ఖననం చేసి అంతక్రియలు పూర్తి చేశారు. ఖబరస్థాన్ బయట అభిమానులు ప్రజా సంఘాలు సిబిఐ కి వ్యతిరేకంగా పెద్ద ఎత్తున నినాదాలు చేస్తుండగా ఆయేషా మీరా శరీర అవశేషాలకు ప్రత్యేక ప్రార్థనలు చేసి మతాచారం ప్రకారం ఖననం పూర్తి చేశారు. ఈ కార్యక్రమానికి ముస్లిం మత పెద్దలు, కూటమి శ్రేణులు, ప్రజా సంఘాలు పెద్ద ఎత్తున పాల్గొని అయేషాకు అంతిమ వీడ్కోలు పలికి ఘనంగా నివాళులర్పించారు. రంజాన్ మాసం కావడంతో ఆయేషా తల్లితండ్రులు, ముస్లిం సోదరులు బరువెక్కిన హృదయంతో అంత్యక్రియల్లో పాల్గొన్నారు.

**హైకోర్టు సిట్టింగ్ జడ్జితో జ్యుడీషియల్ విచారణ జరపాలి- ఆయేషా మీరా తండ్రి ఇక్బాల్ భాషా**

ఆయేషా మీరాకు నేటి వరకు న్యాయ జరగలేదు. గత 18 ఏళ్లుగా చేస్తున్న తమ పోరాటం వృథాగా మిగిలింది. ఆయేషా మీరా కేసు ముగిసిందంటున్నారు. మేము ఉండగా ఈ కేసు ముగియదు. కేసును అప్పటి విచారణ అధికారులు, సిట్ అధికారులు నీరుగార్చారు. గత కొద్దేళ్లుగా విచారణ జరిపిన సీబీఐ తేల్చింది ఏమీ లేదు. మైనారిటీలను ఓటు బ్యాంకు గా చూడకుండా జరుగుతున్న అన్యాయాలకు తగు న్యాయం చేయాలి. నా బిడ్డను భగవంతుడు కూడా ఇవ్వలేడు. కేసు విషయంలో సీబీఐ ఆధారాలు లేవనీ కేసు ను నీరుగారుస్తున్నారు. అధికారులు, హాస్టల్ వార్డెన్, హాస్టల్ విద్యార్థులు, చుట్టుపక్కల వారే ఆధారాలు. గతంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నే జైల్లో వేసారు. ఆయేషా మీరా కేసు లో ఉన్న నిందితులు ఆయన కంటే గొప్పవారా అని ప్రశ్నించారు. మైనారిటీ ల తరుపున మేము ఒక్కటే అడుగుతున్నాము చంద్రబాబు నాయుడు న్యాయం చేస్తానని హామీ ఇచ్చారు. హామీ నెరవేర్చాలి. అయేషా మీరా కేసు హై కోర్టు సిట్టింగ్ జడ్జ్ తో జ్యుడీషియల్ ఎంక్వైరీ చేయాలి. ఆయేషా మీరా ఉంటున్న పద్మ లేడీస్ హాస్టల్ లో ఆ రోజు రాత్రి 11గంటల నుంచి తెల్లవారుజాము వరకు ఏమి జరిగిందో ఇప్పటి వరకు ఎవ్వరికి తెలియదు. నిజాన్ని వెలికితీయాలి. ప్రభుత్వం తరుపున ఆయేషా మీరా డిసెంబర్ 27న ఆయేషా సశీస్మరణ దినంగా ప్రకటించాలి. ఆమె పేరు మీద ట్రస్టు ఏర్పాటు చేసి పేద మహిళలను ఆదుకోవాలి.



## సీఎం పర్యటన ఏర్పాట్లును పరిశీలించిన కలెక్టర్

మొదటి పేజీ తరువాయి

ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఎ.పి జ్యూడిషియల్ అకాడమీ, ఎపి హైకోర్టు గెస్ట్ హౌస్ శంకుస్థాపన, హైకోర్టు జడ్జీల రెసిడెన్షియల్ ఎన్ క్లేవ్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొంటున్నందున అక్కడి ఏర్పాట్లును శుక్రవారం జిల్లా కలెక్టర్ ఏ తమీమ్ అన్సారియా, అమరావతి డెవలప్మెంట్ కార్పొరేషన్ లిమిటెడ్ ఛైర్మన్ లక్ష్మీ పార్థసారథి, జాయింట్ కలెక్టర్ అశుతోష్ శ్రీవాస్తవ తో కలిసి పరిశీలించారు. తుళ్లూరు మండలం పిచ్చుకలంకాయ పాలెం వద్ద ఎన్ 16 రోడ్డు సమీపంలో ఎ.పి జ్యూడిషియల్ అకాడమీ, ఎపి హైకోర్టు గెస్ట్ హౌస్ శంకుస్థాపన ఏర్పాట్లు, హైకోర్టు సమీపంలో హైకోర్టు జడ్జీల రెసిడెన్షియల్ ఎన్ క్లేవ్ ప్రారంభోత్సవ ఏర్పాట్లు పై జిల్లా కలెక్టర్ జ్యుడీషియల్, సీఆర్డీఏ, పోలీస్, రెవెన్యూ అధికారులతో చర్చించి సూచనలు అందించారు, కార్యక్రమంలో గుంటూరు రెవెన్యూ డివిజన్ అధికారి శ్రీనివాసులు, డీఎస్పీ మురళీకృష్ణ, సీఆర్డీఏ, పోలీస్, రెవెన్యూ , జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## మార్చి 3న శివాలయం మూసివేత

మొదటి పేజీ తరువాయి

పూర్ణచంద్రరావు తెలిపారు. ఆరోజు ఉదయం 5.30 నుంచి 9.00 గంటల లోపు మాత్రమే భక్తులకు శ్రీ స్వామి వారి దర్శనం, అభిషేకములు, వాహన, రాహుకేతు పూజలు, ఇతర అన్ని ఆర్జిత సేవలకు అనుమతి ఉంటుందని, చంద్రగ్రహణం కారణంగా అన్నప్రసాదం నిలుపుదల చేసినట్లు తెలిపారు. మార్చి 4న బుధవారం ఉదయం ఆలయ శుద్ధి, సంప్రోక్షణ కార్యక్రమాలు నిర్వహించిన తదుపరి భక్తులకు ఉదయం 7.00 నుండి శ్రీ స్వామివారి దర్శనం, ఇతర అన్ని ఆర్జిత సేవలకు అనుమతి ఉంటుందని కార్యనిర్వహణాధికారి గోగినేని లీలాకుమార్ తెలిపారు.

## రూ. 3.50 కోట్లతో తెనాలి - సిరిపురం రహదారి అభివృద్ధి పనులకు శ్రీకారం

మొదటి పేజీ తరువాయి

సరఫరాలు, వినియోగదారుల వ్యవహారాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ శుక్రవారం శంకుస్థాపన చేసి శ్రీకారం చుట్టారు. ఈ రహదారి అభివృద్ధి ద్వారా స్థానిక ప్రజలకు రాకపోకలు సులభతరం కావడంతో పాటు, గ్రామీణ ప్రాంతాల మధ్య అనుసంధానం మరింత బలపడుతుంది. అలాగే వ్యవసాయం, వ్యాపార కార్యకలాపాలకు ఈ రహదారి ఎంతో దోహదపడనుంది. ప్రభుత్వం గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి కట్టుబడి ఉందని, మెరుగైన రహదారి సదుపాయాల ద్వారా ప్రజల జీవన ప్రమాణాలను పెంచడమే లక్ష్యమని మంత్రి నాదెండ్ల మనోహర్ పేర్కొన్నారు. కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు, కూటమి పార్టీల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## గుంటూరు వెస్ట్ మండలం ఇన్‌ఛార్జ్ తహసీల్దార్‌గా సుభాని

మొదటి పేజీ తరువాయి

వెంకటేశ్వరరావు వ్యవహార శైలిపై నేటి దినపత్రిక సూర్య పేపర్లో రాసిన కథనంపై జిల్లా కలెక్టర్ దృష్టి సారించారు. శుక్రవారం ఉదయం కథనం వెలువడిన వెంటనే సంబంధిత అధికారులకు సమాచారం అందించి వెంటనే గుంటూరు వెస్ట్ తహసిల్దార్ కే వెంకటేశ్వరరావు పోస్టింగ్ ఇచ్చిన ప్రతిపాడు లోనే ఉండిపోవాలని, గుంటూరు బాధ్యతల నుండి వెంటనే రిలీవ్ కావాలని, గుంటూరు ఈస్ట్ తాసిల్దార్ షేక్ మహబూబ్ సుభాని వెస్ట్ మండలం ఇన్చార్జి తాసిల్దార్ గా బాధ్యతలు తీసుకోవాలని మౌఖిక ఆదేశాలు జారీ అయ్యాయి. ఈ ఆదేశాల మేరకు గుంటూరు వెస్ట్ తాసిల్దార్ గా ఉన్న కే వెంకటేశ్వరరావు గుంటూరు ఈస్ట్ తాసిల్దార్ షేక్ మహబూబ్ సుభాని కి బాధ్యతలు అప్పగించి శుక్రవారమే రిలీవై వెళ్ళిపోయారు. అక్రమ మైనింగ్ లో వెస్ట్ తాసిల్దార్ కు పూర్తిస్థాయిలో సహాయ సహకారాలు అందించిన మైనింగ్ శాఖ అధికారుల పనితీరుపై తీవ్ర విమర్శలు వెల్లు వెత్తుతున్న నేపథ్యంలో సదరు అధికారిపై జిల్లా అధికారులు ఎప్పుడు దృష్టి సారిస్తారో వేచి చూడాల్సి ఉంది.

# 24 గంటల్లోనే రైతుల ఖాతాల్లో ధాన్యం డబ్బులు

- ఉద్యానవన పంటల సాగుతోనే లాభసాటి వ్యవసాయం
- గత ప్రభుత్వంలో వ్యవసాయ, ఉద్యానవన శాఖలు నిర్వీర్యం



**వినుకొండ మేజర్ న్యూస్ :** వినుకొండ ఏఎంసీ చైర్మన్ మీసాల మురళీకృష్ణ యాదవ్ రైతులు ఆర్థికంగా బలోపేతం కావడమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం వ్యవసాయ రంగంలో విప్లవాత్మక మార్పులు తీసుకువస్తోందని వినుకొండ వ్యవసాయ మార్కెట్ యార్డ్ చైర్మన్ మీసాల మురళీకృష్ణ యాదవ్ అన్నారు. వినుకొండ వ్యవసాయ మార్కెట్ యార్డ్ నందు శుక్రవారం మార్కెట్ యార్డ్ కమిటీ సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ఆయన అధ్యక్షత వహించి మాట్లాడారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, వినుకొండ ఎమ్మెల్యే, రాష్ట్ర ప్రభుత్వ చీఫ్ విప్ జీవీ ఆంజనేయులు రైతుల సంక్షేమం కోసం నిరంతరం కృషి చేస్తున్నారని కొనియాడారు. గత ఐదేళ్ల వైసీపీ పాలనలో డ్రిప్, విద్యుత్ వంటి వాటికి ఎలాంటి సబ్సిడీలు ఇవ్వకుండా వ్యవసాయ, ఉద్యానవన శాఖలను పూర్తిగా నిర్వీర్యం చేశారని మురళీకృష్ణ యాదవ్ విమర్శించారు. రైతులు ఎప్పుడూ ఒకే తరహా సంప్రదాయ పంటలైన వరి, కంది, మినుము తదితర పంటలు వేస్తూ లాటరీ వ్యవసాయం చేస్తున్నారని, దీనివల్ల ఒక ఏడాది లాభం వస్తే మరో ఏడాది నష్టాలు చవిచూడాల్సి వస్తుందన్నారు. రైతులు ప్రతి ఏటా స్థిరమైన ఆదాయం పొందాలంటే ఉద్యానవన పంటల వైపు మళ్లాలని ఆయన సూచించారు. బత్తాయి, మామిడి, ఉసిరి, సపోటా, దానిమ్మ వంటి తోటల సాగుకు ప్రభుత్వం సబ్సిడీలు అందిస్తూ పెద్దపీట వేస్తోందని తెలిపారు. ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు కృషితో గత రెండేళ్ల వ్యవధిలోనే అధికారుల సమన్వయంతో సుమారు పది వేల ఎకరాల్లో ఉద్యానవన పంటలను సాగులోకి తీసుకువచ్చామని, భవిష్యత్తులో ఈ నియోజకవర్గంలో 50 వేల ఎకరాల్లో ఉద్యానవన, కూరగాయల పంటలను పండించడమే లక్ష్యంగా అడుగులు వేస్తున్నామన్నారు. జామాయిల్, సుబాబుల్ వంటి పంటలకు ప్రత్యామ్నాయంగా వెదురు సాగును ప్రోత్సహిస్తున్నట్లు తెలిపారు. 24 గంటల్లోనే ధాన్యం బకాయిల చెల్లింపు గత ప్రభుత్వ హయాంలో రైతులు ధాన్యం అమ్ముకుంటే రెండు, మూడు నెలలైనా డబ్బులు ఖాతాల్లో పడేవి కావని, రైతులు తీవ్ర ఇబ్బందులు పడేవారని చైర్మన్ గుర్తు చేశారు. కానీ నేడు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆదేశాలతో, ధాన్యం కొనుగోలు చేసిన 24 గంటల్లోనే ఆన్‌లైన్ ద్వారా రైతుల బ్యాంకు ఖాతాల్లో డబ్బులు జమ చేస్తున్నామని, దీంతో రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారని తెలిపారు. అలాగే, త్వరలోనే మార్కెటింగ్ శాఖ ఆదేశాలతో మండల స్థాయిలోని రైతు సేవా కేంద్రాల్లో కందులు, శనగల కొనుగోలు కేంద్రాలను కూడా ఏర్పాటు చేయనున్నట్లు ఆయన వెల్లడించారు. ఈ కార్యక్రమంలో ఉద్యానవన శాఖ అధికారి షేక్ నబి రసూల్, వినుకొండ వ్యవసాయ శాఖ అధికారి (ఏఓ) వరలక్ష్మి, మార్కెట్ యార్డ్ సెక్రటరీ కృష్ణా నాయక్, సూపర్ వైజర్ రాఘవ, మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ మరియు మార్కెట్ యార్డ్ డైరెక్టర్లు తదితరులు పాల్గొన్నారు.

## ఎస్టీ బాలుర రెసిడెన్షియల్ పాఠశాల, నివాసాల మధ్య బ్రాందీ షాపులు పెట్టవద్దు


- నివాస గృహాల మధ్య పెట్టిన బ్రాందీ షాపును ఎత్తివేయాలని తిరగబడ్డ మహిళలు వారికి అండగా సిపిఐ




**వినుకొండ మేజర్ న్యూస్ :** వినుకొండ పట్టణంలోని హనుమాన్ నగర్ వద్ద గల ఎస్టి రెసిడెన్షియల్ పాఠశాల ఒకవక్క నివాస గృహాలు మరొక పక్క ఉన్నటువంటి ప్రాంతంలో శుక్రవారం నాడు బ్రాందీ షాపు అకస్మాత్తుగా వెలిసిన నేపథ్యంలో ఆ ప్రాంత మహిళలు ఎవరికి వారు స్వచ్ఛందంగా రోడ్లపైకి వచ్చి బ్రాందీ షాపును ఎత్తివేయాలని రోడ్డుపై బైఠాయించారు. సదరు విషయాన్ని సిపిఐ నాయకులకు తెలియజేయగా సిపిఐ పట్టణ కార్యదర్శి ఉలవలపూడి రాము, షేక్ కిషోర్, షేక్ చిన్న సుభాని షేక్ అనూషా షేక్ కరీమున్ మాబుబి మస్తాన్ బి హుస్సేన్ గౌసియా పప్పూరి మేరిలు యార్లగడ్డ రవి నాగరాణి సుమారు వందమంది మహిళలు ఎక్కువ సంఖ్యలో పాల్గొన్నారు. ఆందోళన కార్యక్రమం వద్దకు టౌన్ సిఐ ప్రభాకర్ వారి సిబ్బంది మరియు ఎక్సైజ్ సీఐ తదితరులు వచ్చి ప్రజల ఆందోళన తెలుసుకొని పై అధికారులతో మాట్లాడి ఈ షాపును తొలగించుతామని ఇచ్చిన హామీ మేరకు ఆందోళన విరమించారు. సిపిఐ నాయకులు ఉలవలపూడి రాము మాట్లాడుతూ నివాస గృహాలు పక్కనే రెసిడెన్షియల్ స్కూలు ఉన్న నేపథ్యంలో వెంటనే ఈ బ్రాందీ షాపును సోమవారం నాటికి ఖాళీ చేయాలని లేనియెడల మరల ఆందోళన చేయటం జరుగుతుందని తెలిపారు.

## వ్యవసాయానికి పెద్దపీట వేస్తున్న కూటమి ప్రభుత్వం

- ఐదేళ్ల పాలనలో రైతును దగా చేసిన వైసిపి
- ఆక్వా రంగాన్ని ప్రోత్సహిస్తున్న ప్రభుత్వం
- ప్రకృతి వ్యవసాయానికి ఆర్థిక ప్రోత్సాహకాలు ఇవ్వాలి
- పల్నాడు జిల్లాను హార్టికల్చర్ హబ్ గా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తున్నాం
- ప్రభుత్వ చీఫ్ విప్ జీవి ఆంజనేయులు



**వినుకొండ మేజర్ న్యూస్:** రైతు ఆదాయం పెరిగితే రాష్ట్ర ఆదాయం పెరుగుతుందని ఆ దిశగా కూటమి ప్రభుత్వం అడుగులు వేస్తూ వ్యవసాయ రంగానికి పెద్దపీట వేసి రైతాంగాన్ని ఆదుకుంటుందని ప్రభుత్వ చీఫ్ విప్, సీనియర్ శాసనసభ్యులు జీవి ఆంజనేయులు అన్నారు. శుక్రవారం జరిగిన అసెంబ్లీ సమావేశంలో 'జా అవర్స్ లో చీఫ్ విప్ జీవి మాట్లాడారు. రాష్ట్ర బడ్జెట్లో వ్యవసాయ రంగానికి 13,598 కోట్లు కేటాయించడం అభినందనీయం అన్నారు. 2014-19లో నాడు టిడిపి ప్రభుత్వం వ్యవసాయానికి ప్రత్యేక నిధులు కేటాయించి రైతుల ఆదాయాన్ని గణనీయంగా పెంచడం జరిగిందన్నారు. నాడు 15.4 శాతం ఉన్న వ్యవసాయ వృద్ధిరేటును వైసీపీ పాలనలో 10.2 శాతానికి పడగొట్టి రైతులకు తీవ్ర అన్యాయం చేశారన్నారు. మానవ హక్కుల నివేదిక ప్రకారం వైసీపీ ఐదేళ్ల పాలనలో రైతుల ఆత్మహత్యలు పెరిగి దేశంలోనే మూడో స్థానానికి చేరుతుందన్నారు. కవులు రైతుల ఆత్మహత్యలు దేశంలో ఏపీ రెండో స్థానంలో నిలిపి రైతులకు ద్రోహం చేశారని అన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 25 నెలల్లో వ్యవసాయ రంగాన్ని ప్రోత్సహిస్తూ నిధులు కేటాయిస్తూ ప్రోత్సాహకాలు ఇవ్వటం వలన రైతు ఆత్మహత్యలను తగ్గించగలిగామని వివరించారు. రైతులు పండించిన దాన్యం కొనుగోలు చేసిన నాటి వైసిపి ప్రభుత్వం ఆరు నెలలు గడిచిన డబ్బులు చెల్లించకుండా రైతులను ఇబ్బంది పెట్టారని, కూటమి ప్రభుత్వం కొనుగోలు చేసిన ధాన్యం డబ్బు 12888 కోట్లు చెల్లించడం జరిగిందన్నారు. నాటి వైసిపి పాలనలో 8 సార్లు ప్రకృతి వైపరీత్యాలు సంభవించి 20వేల కోట్ల పైగా రైతులు పండించిన పంట నష్టపోతే రైతును ఆదుకోవడం మరిచి నట్టేట ముంచారన్నారు. రైతుల పంట బీమా 2200 కోట్లు చెల్లించాల్సి ఉండగా, పంట బీమా చెల్లించకుండా వైసిపి ప్రభుత్వం రైతులకు తీరని అన్యాయం చేసిందన్నారు. కూటమి పాలనలో ఈక్రాప్ విధానం ద్వారా పంట బీమా చెల్లించడం జరిగిందని వివరించారు. రైతులు పండించిన పంటకు గిట్టుబాటు ధర కల్పిస్తామని ధరల స్త్రీ కరణకై 3 వేల కోట్లు కేటాయించిన వైసిపి ప్రభుత్వం ఒక్క రూపాయి కూడా చెల్లించకుండా రైతును మోసం చేశారని, 20 నెలల కూటమి పాలనలో 1200 కోట్లు రైతులకు అందించి ఆదుకోవడం జరిగిందన్నారు. వైసిపి ప్రభుత్వం మైక్రో ఇరిగేషన్ ను ఎత్తివేయడం, డ్రిప్ ఇరిగేషన్, పంట నష్టపరిహారం, ధరల స్థిరీకరణ, రైతుకు పావలా వడ్డీ రుణాలు ఎగ్గొట్టడం ద్వారా రైతులు తీవ్రంగా నష్టపోయారని స్పష్టం చేశారు. రాష్ట్రంలో ఎన్డీఏ ప్రభుత్వం మైక్రో ఇరిగేషన్ కు ప్రాధాన్యతనిస్తూ బిందు సేద్యానికి 90% రాయితీ కల్పించి ఉద్యాన పంట సాగును ప్రోత్సహిస్తూ రైతు తలసరి ఆదాయాన్ని పెంచడం వలన సీఎం చంద్రబాబు నాయుడు ను రైతు బాంధవుడు అని రాష్ట్ర రైతాంగం కొనియాడుతున్నారని తెలిపారు. ఒక ఎమ్మెల్యేని గిట్టుబాటు ధర అడిగినందుకు రైతును చెప్పుతో కొట్టి అక్రమ కేసులు పెట్టినా నాటి వైసిపి ప్రభుత్వం పట్టించుకున్న దాఖలాలు లేవని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. నేడు రాష్ట్రంలో ఆక్వా రంగం రైతులను కూటమి ప్రభుత్వం ఆదుకుందని, విద్యుత్తు రైతు కల్పించడం, ప్రోత్సాహకాలు ఇస్తూ ఆదుకోవడం జరిగిందన్నారు. ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్సీ ద్వారా రైతులకు టెక్నాలజీ పై అవగాహన పెంచి మెరుగైన సేవలు అందించాలని, ప్రకృతి వ్యవసాయానికి ఆర్థిక ప్రోత్సాహకాలు అందించి, ఎరువుల వాడకం తగ్గించి, రైతుకు వ్యవసాయ పనిముట్లు రాయితీలపై అందించి రైతును మరింతగా ఆదుకోవాలని వ్యవసాయ శాఖ మంత్రిని చీఫ్ విప్ జీవీ ఆంజనేయులు కోరారు. రాయలసీమను హార్టికల్చర్ హబ్ గా చేసిన విధంగానే పల్నాడు జిల్లాను పూర్ణోదయ పథకం కింద చేర్చి హార్టికల్చర్ హబ్ గా తీర్చిదిద్దేందుకు పల్నాడు జిల్లా ఎమ్మెల్యేలు అందరం కృషి చేస్తున్నామని తెలిపారు.

## రూ.2 కోట్ల రహదారి పనులకు శంకుస్థాపన



**తెనాలి, మేజర్ న్యూస్ :** నందివెలుగు ఆటో నగర్ రహదారి నిర్మాణ పనులకు రాష్ట్ర మంత్రి నాదెండ్ల మనోహర్ శుక్రవారం శంకుస్థాపన చేశారు. రూ. 2 కోట్ల వ్యయంతో ఈ పనులు జరుగనున్నాయి. ఈ సందర్భంగా మంత్రి మనోహర్ మాట్లాడుతూ నియోజకవర్గంలో రహదారి మౌలిక సదుపాయాల కల్పనకు కూటమి ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తున్నదని తెలిపారు. ఈ పనులు పూర్తయితే దీర్ఘకాలంగా తెనాలి ప్రాంత వాసులు ఎదుర్కొంటున్న ఇబ్బందులు తొలగిపోతాయని అన్నారు. ప్రయాణం సౌకర్యవంతంగా మారుతుందన్నారు. కార్యక్రమంలో కూటమి నాయకులు, అధికారులు పాల్గొన్నారు.

## విశ్రాంత ఉద్యోగుల సేవా సంఘం వారి 99వ అన్నదాన కార్యక్రమం



**వినుకొండ మేజర్ న్యూస్ :** విశ్రాంత ఉద్యోగుల సేవా సంఘం వారి ఆధ్వర్యంలో వారి భవన ఆవరణలో 99వ అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి గంగినేని ఆదిత్య వాసుదేవ్ 03వ పుట్టినరోజు సందర్భంగా తాత, నాయనమ్మ లు జి. వెంకటేశ్వరరావు, జయమ్మ దంపతుల కుమారుడు, కోడలు సహకారంతో ఈ అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ముందుగా కేక్ కట్ చేసి పంచిపెట్టారు అనంతరం ఈ సందర్భంగా భువనగిరి సుబ్రహ్మణ్యం,ఏ. కోటేశ్వరరావు, బిపిఎస్ సుందర్రావు లు మాట్లాడుతూ ఇదేవిధంగా సంఘ సభ్యులు అందరూ సహాయ సహకారాలు అందించాలని, సభ్యుల సహకారం ఉన్నంతవరకు ఇదేవిధంగా సేవా కార్యక్రమాలు నిర్వహించు కుందామన్నారు. ఈ కార్యక్రమంలో సంఘ సభ్యులు వై వి సుబ్బయ్య శర్మ, గోపి, కృష్ణమూర్తి, హనుమంతరావు, ఎం వి శర్మ,డి. దాసు, రాఘవయ్య, ఆది రాములు, కృష్ణమూర్తి, దీక్షితులు, వెంకటస్వామి, శంకర్రావు, హసన్,లీల్ కుమార్ తులసి దంపతులు వారి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## మర్రి సుబ్బారెడ్డి సస్పెన్షన్ రద్దు

వై.వి సుబ్బారెడ్డి కలిసి కృతజ్ఞతలు తెలిపిన నియోజక నాయకులు



**సత్తెనపల్లి, మేజర్ న్యూస్ :** వైఎస్సార్ సీపీ అధ్యక్షులు, ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రివర్యులు వైయస్ జగన్ మోహన్ రెడ్డి ఇచ్చిన ఆదేశాల మేరకు రాజుపాలెం నాయకులు మర్రి సుబ్బారెడ్డి సస్పెన్షన్ రద్దు చేయడం జరిగిందని నాయకులు తెలిపారు. శుక్రవారం నియోజకవర్గ వైఎస్ఆర్సిపి నాయకులు ఆ పార్టీ రీజనల్ సమన్వయకర్త వై వి సుబ్బారెడ్డి ని మర్యాదపూర్వకంగా కలసి కృతజ్ఞతలు తెలియజేశారు. వై విని కలిసిన వారిలో నియోజకవర్గ వైఎస్సార్ సీపీ సమన్వయకర్త డాక్టర్ గజ్జల సుధీర్ భార్గవ రెడ్డి , మండల కన్వీనర్ రాయపాటి పురుషోత్తమరావు , రాష్ట్ర రైతు సలహా మండలి మాజీ సభ్యులు కళ్ళం విజయభాస్కర్ రెడ్డి, పార్టీ పట్ల తమ అంకితభావాన్ని తెలియజేశారు. ఆయనకు కృతజ్ఞతలు తెలియజేశారు.
ఈ సందర్భంగా వారు పేర్కొంటూ పార్టీలో ఏర్పడిన భేదాభిప్రాయాలు స్వల్పమైనవేనని, చిన్న అపార్థాలను సరిచేసుకొని నియోజకవర్గంలో పార్టీ గెలుపుకు జగన్మోహన్ రెడ్డిని ముఖ్యమంత్రి చేసేంతవరకు పార్టీ బలోపేతానికి కృషి చేస్తామని వారు తెలిపారు .

# ఎస్ఆర్ఎం వర్సిటీలో ఆకట్టుకున్న ఫ్యాషన్ షో

## -విద్యాసాగర్ టీమ్‌కు ప్రథమ బహుమతి






**మంగళగిరి, మేజర్ న్యూస్:** ఏపీ ఎస్ఆర్ఎం విశ్వవిద్యాలయం టెక్నో కల్చరల్ ఫెస్ట్ లో భాగంగా శుక్రవారం జరిగిన విద్యార్థుల ఫ్యాషన్ షో విశేషంగా ఆకట్టుకుంది. 'సాగా ఆఫ్ ది డివైన్' థీమ్ తో జరిగిన ఫ్యాషన్ షోలో సుమారు 50 మంది విద్యార్థిని విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. పురాణాలు, ఇతిహాసాలకు సంబంధించిన దేవుళ్లు, దేవతల పాత్రలతో కూడిన వేషధారణల్లో విద్యార్థులు ప్రదర్శనలో పాల్గొన్నారు. ఎస్ఆర్ఎం వర్సిటీతో పాటు విజ్ఞాన్ యూనివర్సిటీ విద్యార్థులు కూడా ఫ్యాషన్ షోలో పాల్గొన్నారు. మొత్తం ఆరు టీముల్లో 35 నుంది విద్యార్థులు దేవతల వేషధారణల్లో షోలో పాల్గొనగా, మరో 16 మంది వేర్వేరుగా ఫ్యాషన్ షోలో పాల్గొన్నారు. ఎస్ఆర్ఎం వర్సిటీకి చెందిన విద్యాసాగర్ బృందం ప్రథను బహుమతిని కైవసం చేసుకుంది. హైదారాబాద్ లోని నేషనల్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఫ్యాషన్ టెక్నాలజీ నుంచి వచ్చిన డాక్టర్ ఫాతిమా బిల్ గ్రామీ, ఎస్ఆర్ఎం డైరెక్టర్లు అనూప్ సింగ్, గురుప్రీత్ సింగ్, ప్రొఫెసర్ సోని వాద్వా లు ఫ్యాషన్ షోకు న్యాయ నిర్ణేతలుగా వ్యవహరించారు.



# మార్చి 4న అక్షర ఆంధ్ర అక్షరాస్యులకు ప్రీ ఫైనల్ పరీక్షలు

**గుంటూరు, కలెక్టరేట్ మేజర్ న్యూస్:** అక్షర ఆంధ్ర అక్షరాస్యులకు మార్చి 4వ తేదీన ప్రీ ఫైనల్ పరీక్షలు జరుగుతాయని వయోజన విద్య శాఖ డిప్యూటీ డైరెక్టర్ కె.ఆంజనేయులు తెలిపారు. ఈ మేరకు శుక్రవారం ఒక ప్రకటన విడుదల చేశారు. మార్చి 4వ తేదీన ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు ఏదైనా 3 గంటల సమయంలో ప్రీ-ఫైనల్ పరీక్ష నిర్వహించడం జరుగుతుందని చెప్పారు. ఇందుకోసం ఇప్పటి వరకు అభ్యసించిన "అక్షర ఆంధ్ర- సాధన పత్రాలు" అను వాచకం లోని 5వ మాదిరి పత్రాన్ని ఉపయోగించాలని సూచించారు. పరీక్ష అనంతరం నిర్వాహకులు జవాబు పత్రాలు సక్రమంగా మూల్యాంకనం చేయాలని ఆదేశించారు. వయోజన విద్య సంచాలకులు ఆదేశాల ప్రకారం మార్చి 15వ తేదీన గుర్తించిన పరీక్ష కేంద్రాలలో ఫైనల్ పరీక్ష నిర్వహించడం జరుగుతుందని చెప్పారు. ఫైనల్ పరీక్షకు సంబందించిన పూర్తి వివరాలు కలెక్టర్ ఆదేశాల మేరకు చర్యలు చేపట్టడం జరుగుతోందని వివరించారు. ఏపీఎం, సి.ఎం.ఎం, ఏపీఓ, విద్యా సహాయకులు ఆయా ఆదేశాలను బాధ్యతాయుతంగా నిర్వహించి, మండలాల్లో శత శాతం ఉత్తీర్ణత సాధించుటకు కృషి చేయాలని కోరారు.

# కేసుల పరిష్కారానికి చొరవ చూపండి

## - న్యాయమూర్తి శ్రీనివాసులు



**తెనాలి, మేజర్ న్యూస్ :** మార్చి 14 న నిర్వహించనున్న జాతీయ లోక్ అదాలత్ లో రాజీ పడిదగిన మోటార్ యాక్సిడెంట్ కేసుల్లో నష్ట పరిహార కేసులు పరిష్కరించుటకు సహాయ సహకారాలు అందించాలని తెనాలి 11 వ అదనపు జిల్లా న్యాయమూర్తి దివి శ్రీనివాసులు కోరారు. శుక్రవారం కోర్టు హాలులో పిటిషనర్ న్యాయవాదులు, ఇన్సూరెన్సు స్టాండింగ్ న్యాయవాదులతో ఆయన ప్రత్యేక సమావేశం నిర్వహించారు. జాతీయ లోక్ అడాలత్ లో కేసుల పరిష్కారానికి ప్రత్యేక చొరవ చూపాలని ఆయన కోరారు. సమావేశంలో కోర్టు సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.


తెలుగులో మన శంకర వరప్రసాద్ సినిమా

# నేటి సాయంత్రం 5:30 గంటలకు నిర్వాహకులు వెల్లడి

**గుంటూరు సిటీ మేజర్ న్యూస్ :** మెగాస్టార్ చిరంజీవి ప్రధాన పాత్రలో నటించిన సంక్రాంతి బ్లాక్‌బస్టర్ మన శంకర వరప్రసాద్ మళ్లీ ప్రేక్షకులను మంత్రముగ్ధులను చేయనుంది. హిట్ మేకర్ అనిల్ రావిపూడి దర్శకత్వం వహించిన ఈ హై-ఆక్షన్ కామెడీ ఫ్యామిలీ ఎంటర్‌టైనర్ థియేట్రికల్ రన్‌లో భారీ వసూళ్లు సాధించి, విస్తృత ప్రశంసలు అందుకుంది. మన శంకర వరప్రసాద్ గ్రాండ్ వరల్డ్ టెలివిజన్ ప్రీమియర్‌గా నేటి సాయంత్రం 5:30 గంటలకు మీ జీ తెలుగులో తప్పక చూడండి. ఈ ఏడాది సంక్రాంతి బ్లాక్బస్టర్గా నిలిచిన మన శంకర వరప్రసాద్ ఫిబ్రవరి 11 నుంచి డిజిటల్ ప్లాట్‌ఫాం జీ5(జుజు5) వేదికగా స్ట్రీమింగ్ అవుతోంది. షైన్ స్క్రీన్స్, గోల్డ్ బాక్స్ ఎంటర్‌టైన్‌మెంట్స్ బ్యానర్లపై సాహు గరపాటి, సుష్మితా కొణిదెల సంయుక్తంగా ఈ సినిమాని నిర్మించారని నిర్వహణ వెల్లడించారు . మెగాస్టార్ చిరంజీవి శంకర వరప్రసాద్ పాత్రలో కనిపించగా, నయనతార, వెంకటేష్ దగ్గుబాటి, కెథరిన్ ట్రెసా, సచిన్ ఖేడేకర్ తదితరులు కీలక పాత్రల్లో నటించారన్నారు .భీమ్స్ సెసిరోలియో సంగీతం, సమీర్ రెడ్డి ఛాయాగ్రహణం, తమ్మిరాజు ఎడిటింగ్‌తో ఈ సినిమా మరింత ఆకర్షణీయంగా మారిందన్నారు. హృదయస్పర్శక కుటుంబ భావాలు, నవ్వులు పూయించే కామెడీ, థ్రిల్లింగ్ యాక్షన్ సీక్వెన్స్‌లు, ఆత్మీయ ప్రదర్శనలతో అన్ని వయసుల ప్రేక్షకులకు పూర్తి ఎంటర్‌టైన్‌మెంట్ ప్యాకేజీగా నిలిచిందన్నారు. డిజిటల్ వేదికపై కూడా సెన్సేషన్ సృష్టించిన ఈ చిత్రం జీ5లో సంచలనాత్మకంగా 500 మిలియన్ స్ట్రీమింగ్ నిమిషాలను సాధించి ప్రేక్షకాదరణను మరింతగా చాటుకుందన్నారు. మెగా ఫ్యామిలీ ఎంటర్‌టైన్‌మెంట్ మన శంకర వరప్రసాద్ సినిమాని జీ5, జీ తెలుగు వేదికగా మీరూ తప్పకుండా చూసి ఆనందించవచ్చు అన్నారు .

# పదవతరగతి పరీక్షలు సజావుగా జరిగేలా చూడండి

- చీఫ్ సూపరింటెండెంట్లు, డిపార్ట్మెంట్ అధికారులు బాధ్యతలు తీసుకోండి
- జిల్లా కలెక్టర్ ఏ తమీమ్ అన్సారియా






**గుంటూరు, కలెక్టరేట్ మేజర్ న్యూస్:** జిల్లాలో పదవతరగతి పరీక్షలు సజావుగా జరిగేలా పరీక్షా కేంద్రాలకు నియమించిన చీఫ్ సూపరింటెండెంట్లు, డిపార్ట్మెంట్ అధికారులు బాధ్యతగా విధులు నిర్వహించాలని జిల్లా కలెక్టర్ ఏ తమీమ్ అన్సారియా ఆదేశించారు. శుక్రవారం కలెక్టరేట్లో ఎస్ ఆర్ శంకరన్ సమావేశ మందిరంలో పదవ తరగతి పరీక్షల నిర్వహణ పై విద్యాశాఖ అధికారులకు, చీఫ్ సూపరింటెండెంట్లు, డిపార్ట్మెంట్ అధికారులకు నిర్వహించిన శిక్షణ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ఏ తమీమ్ అన్సారియా పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ మార్చి 16వ తేది నుంచి జరిగే పదవ తరగతి పరీక్షలకు జిల్లాలో 149 పరీక్ష కేంద్రాల్లో 26,699 మంది విద్యార్థులు హాజరుకానున్నారని తెలిపారు. నిర్దేశిత మార్గదర్శకాల ప్రకారం స్ట్రాంగ్ రూముల నుంచి ఎస్కార్ట్స్ ద్వారా పరీక్షా కేంద్రాలకు ప్రశ్నాపత్రం తీసుకురావడంతో పాటు నిర్ణీత సమయంలో ఇన్విజిలేటర్లకు సక్రమంగా పంపిణీ జరిగేలా చీఫ్ సూపరింటెండెంట్లు, డిపార్ట్మెంట్ అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. విద్యార్థులు ప్రశాంతంగా ఒత్తిడి లేకుండా పరీక్షలు రాసేలా కేంద్రాల్లో ఏర్పాట్లను ముందస్తుగానే సిద్ధం చేసుకోవాలన్నారు. పరీక్షల సమయంలో వదంతులు వ్యాప్తి చెందకుండా పర్యవేక్షించాలన్నారు. ప్రతిరోజు పరీక్ష ముగిసిన తర్వాత జవాబు పత్రాలను సక్రమంగా ప్యాకింగ్ చేసి పూర్తి భద్రత మధ్య సకాలంలో పోస్ట్ ఆఫీస్ కు అందించాలన్నారు. విద్యాశాఖ అధికారులను సమన్వయం చేసుకుంటూ చీఫ్ సూపరింటెండెంట్లు, డిపార్ట్మెంట్ అధికారులు నిర్లక్ష్యం లేకుండా శిక్షణలో తెలియజేసిన మార్గదర్శకాల ఖచ్చితంగా పాటిస్తూ పదవ తరగతి పరీక్షల విధులు నిర్వహించాలన్నారు. పదవ తరగతి పరీక్షలలో చీఫ్ సూపరింటెండెంట్లు, డిపార్ట్మెంట్ అధికారులు నిర్వర్తించాల్సిన ప్రక్రియలపై రిసోర్స్ పర్సన్స్ పవర్ పాయింట్ ప్రజంటేషన్ ద్వారా శిక్షణ ఇచ్చారు. కార్యక్రమంలో ప్రాంతీయ సంచాలకులు లింగేశ్వరరావు, జిల్లా విద్యాశాఖ అధికారి సలీం భాష, డైరెక్టర్ కామన్ బోర్డు తిరుమలేష్, ఎంఈఓలు,చీఫ్ సూపరింటెండెంట్లు, డిపార్ట్మెంట్ అధికారులు పాల్గొన్నారు.

# గ్రంధాలయాల సెస్‌ను సేకరించి సంస్థకు జమ చేయండి


- జిల్లా గ్రంధాలయ సంస్థ మహిళా ఛైర్ పర్సన్ భీమనేని వందనాదేవి




**గుంటూరు మేజర్ న్యూస్:** గ్రంధాలయాల సెస్ కు సంబందించి డి.సి.బి. వివరాలు సేకరించి సెస్ జిల్లా గ్రంధాలయ సంస్థ నిధులకు జమ అయ్యే విధంగా ఉద్యోగులు కృషి చేయాలని జిల్లా గ్రంధాలయ సంస్థ మహిళా ఛైర్ పర్సన్ భీమనేని వందనాదేవి ఆదేశించినారు జిల్లా కేంద్ర గ్రంధాలయం మీటింగ్ హాలు నందు ఉమ్మడి గుంటూరు జిల్లా గ్రంధాలయ సంస్థ మహిళా ఛైర్ పర్సన్ భీమనేని వందనాదేవి శుక్రవారం ఉమ్మడి జిల్లా గ్రంధాలయ సంస్థ కార్యదర్శి వంకదారి సుబ్బరత్నమ్మ ఆధ్వర్యంలో తొలి రివ్యూ మీటింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఛైర్ పర్సన్ భీమనేని వంధనాదేవి మట్లాడుతూ లైబ్రరీలు అభివృద్ధి లో బాగంగా గ్రంధాలయాలులో ఉన్న పాత ఫర్నిచర్,బిల్డింగ్ పాత కలప ప్రపోజల్స్ అత్యంత త్వరగా పంపించి గ్రంధాలయ పాత ఫర్నిచర్ కలప తొలగించాలన్నారు. మన శిక్షణ ఫౌండేషన్ వారు ఇచ్చినటువంటి డిజిటల్ క్లాసికల్ బోర్డులను జిల్లా గ్రంధాలయ సంస్థ ఉద్యోగులందరికీ అందజేశారు. కార్యదర్శి వంకదారి సుబ్బరత్నమ్మ జిల్లాలోని గ్రంధాలయ ఉద్యోగులందరూ గ్రంధాలయ పని వేళలో సమయ భావం పాటించి ముఖ ఆధారిత హాజరు సమయానికి వేసి పాఠకులకు మెరుగైన సేవలు అందించాలని ఉద్యోగులను కోరారు.



# గుంటూరు జిల్లా జేఏసీ నూతన కమిటీ ఎన్నిక సన్నాహక సమావేశం




**గుంటూరు మేజర్ న్యూస్ :** గుంటూరు నగరంలోని ఏపీఎన్జీజీవో సంఘ కార్యాలయంలో గుంటూరు జిల్లా ఏపీ జేఏసీ నూతన కమిటీ ఎన్నిక సన్నాహక సమావేశం జరిగింది. ఏపీఎన్జీ జీవో గుంటూరు జిల్లా అధ్యక్షులు ఘంటసాల శ్రీనివాసరావు అధ్యక్షత వహించిన ఈ సమావేశంలో జిల్లా స్థాయి ఉద్యోగ సంఘాల ప్రతినిధులు, అధ్యక్షులు కార్యదర్శులు విస్తృతంగా పాల్గొని, గుంటూరు జిల్లా జేఏసీ నూతన కార్యవర్గ ఏర్పాటు కై సమగ్ర చర్చలు జరిపినారు. ఈ సందర్భంగా ఘంటసాల శ్రీనివాసరావు మాట్లాడుతూ ఉద్యోగుల హక్కుల పరిరక్షణ, సంక్షేమం, విధుల నిర్వహణలో ఎదురయ్యే సమస్యల పరిష్కారం, ప్రభుత్వంతో సమన్వయంపై సమర్థవంతమైన చర్యలు చేపట్టడం జేఏసీ ప్రధాన ధ్యేయమని అన్నారు.అన్ని సంఘాలు ఐక్యంగా ముందుకు సాగినపుడే ఉద్యోగుల సమస్యలకు స్థిరమైన పరిష్కారాలు సాధ్యమవుతాయని స్పష్టం చేశారు.జిల్లా పరిధిలోని అన్ని తాలూకా యూనిట్ కేంద్రాల్లో కూడా త్వరలో జేఏసీ కమిటీలను ఏర్పాటు చేసి, గ్రామీణ స్థాయి నుండి జిల్లా స్థాయి వరకు సంఘబలం పెంపొందించడానికి కృషి చేస్తామని పేర్కొన్నారు. ఈ సమావేశ అనంతరం నూతన జేఏసీ కార్యవర్గ ఎన్నికలో భాగంగా, జేఏసీ చైర్మన్ తో పాటు, ఒక సెక్రటరీ జనరల్ ముగ్గురు కోచైర్మన్ లు, నలుగురు వైస్ చైర్మన్లు, ఆరుగురు జాయింట్ సెక్రటరీస్, ఒక ఆర్గనైజింగ్ సెక్రటరీ, ఒక ట్రెజరర్, 10 మంది ఎగ్జిక్యూటివ్ కమిటీ మెంబర్లను ఎన్నుకోనున్నారు. సమావేశంలో ఉద్యోగ, ఉపాధ్యాయ, పెన్షనర్లు, ఆర్టీసీ, స్వర్ణ గ్రామ స్వర్ణ వార్డ్ సంఘాల నేతలు బసవలింగారావు, కళాధర్, గౌస్ రబ్బాని, కే పిచ్చయ్య, ఖలీద్, బాజీ,యశోద,పద్మజ,అంకమ్మరావు లతో పాటు పలు సంఘాల నాయకులు పాల్గొని నూతన కమిటీ ఏర్పాటుకై, సంఘ ఐక్యతతో జిల్లాలో శక్తివంతమైన జేఏసీ నిర్మాణానికి పూర్తి మద్దతు ప్రకటించారు.

# సీఎంపై అసభ్యకర పోస్టులు పెట్టిన వారిని శిక్షించాలి

## – సీఐడీ డీజీని కలిసి ఫిర్యాదు చేసిన టిడీపీ నేత వర్ల రామయ్యతో, ఎమ్మెల్యే నసీర్

**గుంటూరు మేజర్ న్యూస్ :** ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుపై అసభ్యకర పోస్టులు పెడుతూ ఇంకెంత కాలం దిగజారుడు రాజకీయాలు చేస్తారు జగన్ అంటూ గుంటూరు తూర్పు ఎమ్మెల్యే, అసెంబ్లీ మైనార్టీస్ కమిటీ చైర్మన్ నసీర్ ప్రశ్నించారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుపై అసభ్యకర పోస్టులు పెట్టిన బాధ్యులపై వెంటనే చర్యలు తీసుకోవాలని శుక్రవారం టీడీపీ సీనియర్ నేత వర్ల రామయ్యతో కలిసి ఎమ్మెల్యే నసీర్ సీఐడీ డీజీని కలిసి ఫిర్యాదు చేశారు. అనంతరం మంగళగిరిలోని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యాలయంలో విలేకరులతో మాట్లాడారు. రాష్ట్రంలో ప్రజల మధ్య, వర్గాల మధ్య విద్వేషాలు సృష్టిస్తూ వైసీపీ అరాచకాలకు పాల్పడుతుందని దుయ్యబట్టారు. వైసీపీ ప్రభుత్వంలో సజ్జల రామకృష్ణారెడ్డి తనయుడు భార్గవ్ రెడ్డి ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్టీపైనా, సీఎం చంద్రబాబు నాయుడుపైనా వికృత పోస్టులు పెడుతూ పైశాచిక ఆనందం పొందారని మండిపడ్డారు. అందుకే ప్రజలు ఛీ కొట్టి



ఇంటికి పంపించినా వైసీపీకి బుద్ధి రాలేదన్నారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక సంక్షేమం, అభివృద్ధి కార్యక్రమాలకు అధిక ప్రాధాన్యతమిస్తున్నారని, వీటి నుంచి ప్రజలను మభ్యపెట్టేందుకు దుష్ట రాజకీయాలకు తెర తీశారని చెప్పారు. వైసీపీ మనుగడ అసాధ్యమనే ఆలోచనతో జగన్ కుట్రలు చేస్తున్నారని మండిపడ్డారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుపై అసభ్యకర పోస్టులు పెట్టిన వారిని కఠినంగా శిక్షించాలని పోలీసులను కోరినట్లు తెలిపారు.

# ఆధ్యాత్మిక సౌరభాలు వెల్లివిరిసే రంజాన్ మాసం

- ఎమ్మెల్సీ లేళ్ళ అప్పిరెడ్డి
- జామియా మసీదులో ఇఫ్తార్ వేడుకలు



**గుంటూరు మేజర్ న్యూస్ :** “దేవుని యందు భక్తి విశ్వాసములతో పాటు దాతృత్వంతో కూడిన నియమబద్ధ నడవడికతో ముందుకు సాగే వారికి ఉత్తమమైన జీవితం ప్రసాదించబడుతుంది” అన్న పవిత్ర ఖురాన్ వ్యాఖ్యలను సదా స్మరించుకుంటూ ప్రతి ఒక్కరూ సన్మార్గంలో పయనించాలని శాసనమండలి సభ్యులు, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి లేళ్ళ అప్పిరెడ్డి అభిలషించారు. పవిత్ర రంజాన్ మాసం సందర్భంగా స్తంభాలగరువులోని జామియా మసీదులో జరిగిన ఇఫ్తార్ విందులో ఎమ్మెల్సీ లేళ్ళ అప్పిరెడ్డి పాల్గొన్నారు. షారూఖ్, నజీర్, సన్ని ఆధ్వర్యంలో శుక్రవారం జరిగిన ఈ కార్యక్రమంలో భాగంగా ఆయన ముందుగా ముస్లిం సోదరులతో కలిసి ప్రార్ధనలు నిర్వహించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్సీ లేళ్ళ అప్పిరెడ్డి మాట్లాడుతూ ఇది ఆధ్యాత్మిక సౌరభాలు వెల్లివిరిసే మాసమని తెలిపారు. మత సామరస్యానికి, సహృద్భావానికి, సర్వమానవ సమత్వానికి, కరుణా గుణానికి ప్రతీకగా రంజాన్ మాసం నిలుస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో జామియా మసీదు అధ్యక్షుడు అక్బర్ మియా, ఉపాధ్యక్షుడు షేక్ రసూల్, మౌలానా షబ్బీర్, మత పెద్దలు అల్లావలి, ఖాదర్, లతీఫ్ బాబు, మస్తాన్, కార్పొరేటర్ మార్కెట్ బాబు, వైయస్సార్ స్టూడెంట్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు పానుగంటి చైతన్య, షేక్ రబ్బానీ, నరాలశెట్టి నాగార్జున, గోపి, సమీర్ తదితరులు పాల్గొన్నారు.

# పోస్టుమార్టం జాప్యం : ఆందోళనకు దిగిన బాధిత కుటుంబ సభ్యులు

**మేడికొండూరు మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని కొర్రపాడు గ్రామానికి చెందిన పగిడిపాటి అనిల్ కుమార్ విద్యుత్ షాక్ తగిలి గురువారం మృతి చెందాడు. బాధితుని బంధువులు తెలిపిన వివరాల ప్రకారం... కొర్రపాడు గ్రామానికి చెందిన పగిడిడిపాటి అనిల్ కుమార్. గురువారం విద్యుత్తు కూలి పనులు నిమిత్తం గుంటూరు వెళ్ళాడు. ఈ క్రమంలో గుంటూరు అరండల్ పేట ఏరియాలో పనులు చేస్తుండగా అనిల్ బాబు కు విద్యుత్ షాక్ తగిలి మృతి చెందాడు. బాధితునీ మృతదేహం పోస్టుమార్టం నిమిత్తం గుంటూరు జనరల్ హాస్పిటల్ కు అరండల్ పేట పోలీసులు తీసుకొని వెళ్లారు. పోలీసులు పోస్టుమార్టం చేయడానికి నగదు కొంత ముట్ట చెప్పాలని బాదిత కుటుంబ సభ్యులను డిమాండ్ చేశారు. ముడుపులు చెల్లిస్తే గాని పోస్టుమార్టానికి వస్తామని వారు చెప్పినట్లు బాధిత కుటుంబ సభ్యులు తెలియజేశారు. శుక్రవారం సాయంత్రం సమయానికి కూడా మృతదేహానికి పోస్ట్ మార్టం నిర్వహించక పోవడంతో బాధిత కుటుంబ సభ్యులు అసహనం వ్యక్తం చేశారు. ఈ విషయం బాధితుని స్వగ్రామమైన కొర్రపాడు లోని స్థానికులకు తెలియడంతో ఆగ్రహానికి లోన య్యారు. కొర్రపాడు ప్రధాన



రహదారిపై బయట నుంచి రాస్తారోకో నిర్వహించారు. ప్రధాన రహదారిపై వాహనాలు రాకపోకలు సాగకుండా నిలిపివేశారు. మేడికొండూరు పోలీసులు విషయం తెలియడంతో వారికి నచ్చ చెప్పడంతో రాస్తారోకో విరమించారు.

# కల్లు విక్రయ ప్రదేశాలపై ఆకస్మిక తనిఖీలు




**వినుకొండ మేజర్ న్యూస్ :** ఈపూర్ ప్రోహిబిషన్ మరియు ఎక్సైజు స్టేషన్ పరిధిలో కల్లు విక్రయించే ప్రదేశాలను ఆకస్మికంగా తనిఖీ చేయడం జరిగింది.ఇందులో భాగంగా రొంపిచర్ల మండలం అన్నవరప్పాడు గ్రామం నందు మరియు వీరవట్నం గ్రామం నందు కల్లు శాంపిల్ లను తీయడం జరిగింది. ఈ కల్లు శాంపిల్ లను రసాయన పరీక్ష నిమిత్తం గుంటూరు లోని లేబరేటరి కి పంపడం జరుగుతుంది. ఈ కార్యక్రమంలో ఈపూరు ప్రోహిబిషన్ మరియు ఎక్సైజు సబ్ ఇన్స్పెక్టర్ కె.శ్రీనివాసరావు, సిబ్బంది పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఈపూరు ప్రొహిబిషన్ మరియు ఎక్సైజ్ ఇన్స్పెక్టర్ డి.వెంకటేశ్వర్లు మాట్లాడుతూ కల్లు కొనుగోలు సమయంలో అప్రమత్తంగా ఉండాలని, ప్రభుత్వ లైసెన్స్ వున్న వ్యక్తుల వద్ద మాత్రమే కల్లు కొనుగోలు చేయాలని తెలిపారు. నాటుసారాయి, నకిలీ మద్యం,కల్తీ కల్లు గురించి ఎలాంటి సమాచారం వున్నా తెలుపవలసిందిగా కోరినారు. అలాగే మద్యం కేసులో వున్న ఈపూరు మండలం కొచ్చర్ల గ్రామానికి చెందిన వ్యక్తిని ఈపూరు మండల తహసీల్దారు వారి కార్యాలయంలో బైండోవర్ చేయడం జరిగింది.

# గ్రంథాలయాల అభివృద్ధికి కృషి చేయాలి

## – చైర్ పర్సన్ వందనా దేవి

**గుంటూరు మేజర్ న్యూస్ :** గ్రంథాలయంలో పనిచేస్తున్న అధికారులు, సిబ్బంది గ్రంథాలయాల అభివృద్ధికి కృషి చేయాలని జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్పర్సన్ భీమినేని వందనాదేవి కోరారు. జిల్లా కేంద్ర గ్రంథాలయం మీటింగ్ హాలు నందు ఉమ్మడి గుంటూరు జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్ పర్సన్ భీమనేని వందనాదేవి, ఉమ్మడి జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యదర్శి వంకదారి సుబ్బరత్నమ్మ ఆధ్వర్యంలో తొలి రివ్యూ మీటింగ్ శుక్రవారం జరిగింది . ఈ సందర్భంగా చైర్ పర్సన్ వందనాదేవి మట్లాడుతూ లైబ్రరీలు అభివృద్ధి లో బాగంగా గ్రంథాలయాలులో ఉన్న పాత ఫర్నిచర్, బిల్డింగ్ పాత కలప ప్రపోజల్స్ అత్యంత త్వరగా పంపించి గ్రంథాలయ పాత ఫర్నిచర్ కలప తొలగించవలసిందిగా ఆదేశించినారు. గ్రంథాలయాలు యొక్క సెస్ కు సంబందించి డి. సి. బి. వివరాలు సేకరించి సెస్ జిల్లా గ్రంథాలయ సంస్థ నిధులకు జమ అయ్యే విధంగా ఉద్యోగులు కృషి చేయాలని ఆదేశించించినారు. మన శిక్షణ ఫౌండేషన్ వారు ఇచ్చిన డిజిటల్ క్లాసికల్ బోర్డులను జిల్లా గ్రంథాలయ సంస్థ ఉద్యోగులందరికీ ఇవ్వడం జరిగింది. కార్యదర్శి వంకదారి సుబ్బరత్నమ్మ మాట్లాడుతూ.. జిల్లాలోని గ్రంథాలయ ఉద్యోగులందరూ గ్రంథాలయ పని వేళలో సమయ భావం పాటించి ముఖ ఆధారిత హాజరు సమయానికి వేసి పాఠకులకు మెరుగైన సేవలు అందించాలని ఉద్యోగులను కోరడం జరిగింది. కార్యక్రమంలో డిప్యూటీ లైబ్రేరియన్ కె.ఝాన్సీ లక్ష్మి మరియు సీనియర్ సహాయకులు ఆర్ కుమార్, ఉమ్మడి గుంటూరు జిల్లా గ్రంథాలయ సంస్థ ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు కంపా శ్రీనివాసరావు, ఉపాధ్యక్షుడు జమ్ముల వెంకటేశ్వరరావు, కోశాధికారి గుడాల శ్రీనివాసులు మరియు కార్యాలయ సిబ్బంది మరియు ఉమ్మడి గుంటూరు జిల్లా గ్రంథాలయ సంస్థలోని వివిధ హోదాలో పనిచేస్తున్న ఉద్యోగులందరూ పాల్గొన్నారు.




# వివేకా ఫాస్టర్ హైస్కూల్ లో ఘనంగా ఫేర్వెల్



**పొన్నూరు మేజర్ న్యూస్ :** పొన్నూరు వివేకా ఫాస్టర్ హై స్కూల్ నందు డైరెక్టర్ యు. సుకుమార్ బాబు ఆధ్వర్యంలో ఫేర్వెల్ ఫంక్షన్ ఘనంగా నిర్వహించారు. పది, ఇంటర్ విద్యార్థులకు జూనియర్స్ ఘనంగా వీడ్కోలు కార్యక్రమం నిర్వహించారు. స్కూల్ నందు విద్యార్థులు ఆత్మీయ సమ్మేళనాలు, సాంస్కృతిక కార్యక్రమాలు, జ్ఞాపకాల పంచుకోవడంతో వేడుకలు ఉత్సాహంగా సాగాయి. స్కూల్ డైరెక్టర్ యు. సుకుమార్ బాబు మాట్లాడుతూ స్కూల్ ఫేర్వెల్ పార్టీ విద్యార్థుల జీవితంలో చిరస్మరణీయమైన మధురమైన జ్ఞాపకం అన్నారు. చదువు పూర్తయిన సీనియర్లకు, జూనియర్లు, ఉపాధ్యాయులు ఇచ్చే గౌరవ ప్రదమైన వీడ్కోలు అన్నారు. ఈ వేడుకలో ప్రసంగాలు, సాంస్కృతిక కార్యక్రమాలు, అవార్డుల ప్రదానం, ఫోటో సెషన్లతో విద్యార్థులు కోలాహలంగా గడిపారు. జ్ఞాపకాలను పంచుకుంటూ, భవిష్యత్తుకు శుభాకాంక్షలు తెలిపారు. విద్యార్థులు చదువు లో ముందుకు సాగుతు ఉన్నత స్థానానికి ఎదగాలని ఆకాంక్షించారు. విద్యార్థులు స్టేట్ ఫస్ట్ సాధించాలని కోరారు. ఈ కార్యక్రమంలో తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, ఉపాధ్యాయునీలు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రాథమిక ఆరోగ్య కేంద్రమునకు ఫుడ్స్, బాస్కెట్స్ పంపిణీ



**రొంపిచర్ల మేజర్ న్యూస్ :** స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రమునకు శుక్రవారం క్యూబ్ రూట్స్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో టిబి వ్యాధిగ్రస్తులకు 20ఫుడ్స్ బాస్కెట్స్ పంపిణీ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న వైద్యాధికారి డాక్టర్ ఎన్.సాయిబాబు మాట్లాడుతూ టిబి వ్యాధిగ్రస్తులకు పోషకాహార నిమిత్తం ఫుడ్స్ బాస్కెట్స్ పంపిణీ చేయడం అభినందనీయమన్నారు. వీటిని చికిత్స పొందుతున్న ఆ వ్యాధిగ్రస్తులకు మాత్రమే ఇవ్వడం జరుగుతుందని అన్నారు. అనంతరం వైద్యశాలకు ఆ ఫౌండేషన్ వారు 20 ఫుడ్స్ బాస్కెట్స్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారి డాక్టర్ పి.జగన్ నరసింహారెడ్డి, వైద్య సిబ్బంది, ఫౌండేషన్ సభ్యులు పాల్గొన్నారు.

## నేడు మున్సిపల్ కౌన్సిల్ సమావేశం

**తెనాలి మేజర్ న్యూస్ :** మున్సిపల్ కౌన్సిల్ అత్యవసర సమావేశం శనివారం మహాత్మా గాంధీ కూరగాయల మార్కెట్లోని నూతన మున్సిపల్ భవనంలో నిర్వహించనున్నట్లు చైర్ పర్సన్ తాడిబోయిన రాధిక రమేష్ తెలిపారు. ఎజెండాలో 27 అంశాలపై సమావేశంలో చర్చ జరుగుతుందని ఆమె చెప్పారు. కౌన్సిలర్లు, సభ్యులు పాల్గొనాలని ఆమె కోరారు.


## అందమైన చేతివ్రాత కోసం విద్యార్థులకు శిక్షణ



**దాచేపల్లి మేజర్ న్యూస్ :** పల్నాడు జిల్లా దాచేపల్లి పట్టణం లోని ప్రభుత్వ మండల పరిషత్ (ఎస్సీ) పాఠశాల లో విద్యార్థులకు అందమైన చేతివ్రాత (కాలిగ్రఫీ) కోసం ఉపాధ్యాయుడు వాసుదేవరావు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ శిక్షణ లో విద్యార్థులకు ఇంగ్లీష్ మూడో టేబుల్ కర్సీ రైటింగ్ లో మెళుకువలు నేర్పించారు. అదేవిధంగా ఇంగ్లీష్ లో కలిపి రైటింగ్ లో పదాలు ఏ విధంగా రాయలో నేర్పించారు.కాలీగ్రఫి లో నిష్ణాతులైన మండలం లోని ముత్యాలంపాడు ఎంపీపీ పాఠశాల ఉపాధ్యాయుడు వాసుదేవరావు మండలంలోని పలు ప్రభుత్వ పాఠశాలలకు చెందిన విద్యార్థులకు శిక్షణ ఇచ్చారు.తమ విద్యార్థులకు కూడా కాలీగ్రఫీ చేర్పించేందుకు పాఠశాల పనివేళల అనంతరం సాయంత్రం 4 గంటల నుండి 5.30 గంటల వరకు నేర్పించేందుకు ఉపాధ్యాయులు వాసుదేవరావు కి విజ్ఞప్తి చేసి శిక్షణ ఇప్పించారు. కాలీగ్రఫీ లో తమ విద్యార్థులను శిక్షణ ఇచ్చినందుకు ఎంపీపీ (ఎస్సీ) పాఠశాల ప్రధానోపాధ్యాయులు మోజెస్, ఉపాధ్యాయులు, వారధి ఫౌండేషన్ వ్యవస్థాపకులు తగరం ఆనంద్ కుమార్ లు కృతజ్ఞతలు తెలిపారు.

## కొత్తగా విధుల్లో చేరిన ఉద్యోగులు మంచి పేరు తెచ్చుకోవాలి

### - జిల్లా పరిషత్ చైర్ పర్సన్ కత్తెర హెనీ క్రిస్టీనా



**గుంటూరు మేజర్ న్యూస్ :** నిబద్ధతతో పని చేసి మంచి పేరు తెచ్చుకోవాలని ఉమ్మడి గుంటూరు జిల్లా పరిషత్ చైర్ పర్సన్ కత్తెర హెనీ క్రిస్టీనా సూచించారు. గుంటూరు జిల్లా పరిషత్ కార్యాలయం లో చైర్ పర్సన్ కత్తెర హెని క్రిస్టినా అధ్యక్షతన సీనియర్ అసిస్టెంట్స్ గా పనిచేస్తున్న నలుగురు ఉద్యోగులకు ఎ వో లు గా పదోన్నతులు కల్పించారు. ఈ సందర్భంగా శుక్రవారం, జెడ్పీ ఛైర్మన్ కార్యాలయం లో ఉమ్మడి గుంటూరు జిల్లా పరిషత్ చైర్ పర్సన్ కత్తెర హెనీ క్రిస్టినా, సీఈవో జ్యోతి బసు, డిప్యూటీ సీఈఓ సిహెచ్. క్రిష్ణ చేతుల మీదుగా జిల్లా పరిషత్తులో సీనియర్ అసిస్టెంట్స్ గా పనిచేస్తున్న కె. సురేష్ బాబు, పాండురంగ స్వామి, బి.శ్రీనివాస మూర్తి, వి. శ్రీనివాసరావులు పదోన్నతి పత్రాలను అందజేశారు. పదోన్నతి పొందిన ఉద్యోగులకు శుభాకాంక్షలు తెలిపారు నిబద్ధతతో పనిచేసి మంచి పేరు తెచ్చుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అకౌంట్ ఆఫీసర్ సామ్యూల్ పాల్ , నిర్మల భారతి జిల్లా పరిషత్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఏడుకొండలుపై వైసీపీ మూకల దాడిని తీవ్రంగా ఖండించిన

### మార్కెట్ యార్డ్ చైర్మన్ తురక వీరస్వామి




**పిడుగురాళ్ల మేజర్ న్యూస్ :** పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఎన్డిఎ కూటమి నాయకులు విలేకరుల సమావేశం ఏర్పాటు చేయడమైనది ఈ సందర్భంగా మార్కెట్ యార్డ్ చైర్మన్ తురక వీరస్వామి,పల్నాడు జిల్లా మైనారిటీ సెల్ అధ్యక్షులు సయ్యద్ అమీర్ ఆలీ మాట్లాడుతూ..మొన్న గురజాల మండలం తెలుకుట్ల గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు,గురజాల మండల తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షులు బత్తుల ఏడుకొండలు పై వైసీపీ ముకలు గొడ్డలతో,రాడ్లుతో దాడి చేసి హత్య ప్రయత్నం చేయడాన్ని తీవ్రంగా ఖండించారు.2019 నుండి 2024 వరకు వైసీపీ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు నియోజకవర్గంలో అనేకమంది బీసీలపై దాడులు,హత్యలు చేసారని.బీసీలపై ఇటువంటి ఘటనలు చేయ్యడం వల్లనే మాజీ శాసనసభ్యులు కాసు మహేష్ రెడ్డి 30 వేల ఓట్లతో ఓడించి బుద్ధి చెప్పడం జరిగిందని.అయిన బుద్ది లేకుండా ఈరోజు కులాలు, మతాల మధ్య చిచ్చు పెట్టి రాజకీయ హత్యలను ప్రోత్సహిస్తున్నారని.గురజాల శాసనసభ్యులు యరపతినేని శ్రీనివాసరావు 1996 గురజాల కు వచ్చినప్పుడు దైద, తెలుకుట్ల, పులిపాడు పలు గ్రామాలు ఫ్యాక్షన్ గ్రామాలు గా ఉన్నాయని ఇప్పుడు అలాంటి పరిస్థితిలు లేకుండా గురజాల నియోజకవర్గంలో ప్రతి మండలం, ప్రతి గ్రామం విద్య, ఉద్యోగం, వ్యాపారలలో పచ్చని పొలాలతో స్థిరపడం జరుగుతుందని మళ్ళీ ఈ కాసు మహేష్ రెడ్డి వల్ల ఫ్యాక్షన్ గొడవలు మొదలవుతున్నాయని ఇవన్నీ కూడా వైసీపీ పార్టీ లో ఉన్న బీసీ సోదరులు కూడా గుర్తించి ఇటువంటి ఘటనలకు పాల్పడకుండా బీసీలు అందరు కలిసి కట్టుగా ఉండాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో గురజాల నియోజకవర్గం అధికార ప్రతినిధి వడ్డవల్లి సాంబశివరావు, జనసేన మండల పార్టీ అధ్యక్షులు కామిశెట్టి రమేష్, పిడుగురాళ్ల పట్టణ పార్టీ అధికార ప్రతినిధి మంద డేవిడ్, పిడుగురాళ్ల పట్టణ బీసీ సెల్ అధ్యక్షులు వల్లెపు రామకృష్ణ, పట్టణ విశ్వబ్రాహ్మణ సంఘం అధ్యక్షులు సుతారు మల్లేశ్వరావు, పల్నాడు జిల్లా వడ్డెర సంఘం అధ్యక్షులు వేముల ఆంజనేయులు, పల్నాడు జిల్లా కుమ్మర శాలివాహన సంక్షేమ సంఘం అధ్యక్షులు నడికుడి వెంకటేశ్వరావు, పల్నాడు జిల్లా జనసేన పార్టీ సభ్యులు షేక్. ఖాసీం, పిడుగురాళ్ల పట్టణ వడ్డెర సంఘం అధ్యక్షులు దేవుళ్ళ రాంబాబు, గౌడ సంఘం నాయకులు యడవల్లి కొండలు తదితర నాయకులు పాల్గొన్నారు.

## ఆవిష్కరణాత్మక ఆలోచనలతో ముందుకు సాగాలి

- డాక్టర్ సునీత చంద్రశేఖర్ శ్రీనివాస్
- విజ్ఞాన్ ఫార్మసీలో ఘనంగా ప్రారంభమైన అంతర్జాతీయ ఫార్మ్.డీ కాన్ఫరెన్స్




**గుంటూరు మేజర్ న్యూస్ :** ఫార్మ్.డీ విద్యార్థులు తమ విజన్, మిషన్ స్పష్టంగా నిర్దేశించుకుని ఆవిష్కరణాత్మక ఆలోచనలతో ముందుకు సాగాలని యూఎస్ఏ లోని యూనివర్సిటీ ఆఫ్ ఫ్లోరిడా గ్లోబల్ ఫెలోషిప్ ప్రోగ్రాం మెంటర్ డాక్టర్ సునీత చంద్రశేఖర్ శ్రీనివాస్ పిలుపునిచ్చారు. గుంటూరు జిల్లా చేబ్రోలు మండలం వడ్లమూడిలోని విజ్ఞాన్ ఫార్మసీ కళాశాలలోని డిపార్ట్మెంట్ ఆఫ్ ఫార్మసీ ప్రాక్టీస్, యూఎస్ఏలోని యూనివర్సిటీ ఆఫ్ ఫిండ్లే, అవెనీడ ఇన్నోవేషన్స్ల సంయుక్త ఆధ్వర్యంలో "ఇంటర్నేషనల్ కాన్ఫరెన్స్ ఆన్ ఎంపవరింగ్ ఫార్మ్.డీ త్రూ ఇన్నోవేషన్, క్లినికల్ ఎక్సలెన్స్ అండ్ కెరీర్ రెడీనెస్ (ఈపీఐసీ2026)" అనే అంశంపై రెండు రోజుల పాటు నిర్వహించనున్న ఇంటర్నేషనల్ కాన్ఫరెన్స్ను శుక్రవారం ఘనంగా ప్రారంభించారు. ముందుగా జ్యోతి ప్రజ్వలన నిర్వహించి కార్యక్రమాన్ని ప్రారంభించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన యూఎస్ఏ లోని యూనివర్సిటీ ఆఫ్ ఫ్లోరిడా గ్లోబల్ ఫెలోషిప్ ప్రోగ్రాం మెంటర్ డాక్టర్ సునీత చంద్రశేఖర్ శ్రీనివాస్ మాట్లాడుతూ కృత్రిమ మేధస్సు (ఏఐ) ఉద్యోగాలను తీసుకుపోదని, దాన్ని సృజనాత్మకంగా ఉపయోగించగలిగిన వారికే భవిష్యత్తు ఉంటుందని ఆమె పేర్కొన్నారు. యూఎస్ఏ లోని అవెనీడ ఇన్నోవేషన్స్ సీఈవో డాక్టర్ కార్తీక్ రాకం మాట్లాడుతూ ఫార్మ్.డీ చదివే విద్యార్థులు కేవలం ఉద్యోగాలకే పరిమితం కాకుండా, స్వయం ఉపాధి దిశగా ఆలోచించాలని పిలుపునిచ్చారు. ఫార్మసీ విద్య అనేది వైద్యరంగంలో విశాల అవకాశాలను కలిగి ఉందని, క్లినికల్ సేవలు, హెల్త్ టెక్నాలజీ, ఫార్మాకోవిజిలెన్స్, మెడికేషన్ థెరపీ మేనేజ్మెంట్, డిజిటల్ హెల్త్ ప్లాట్ఫార్మ్లు వంటి రంగాల్లో స్టార్టప్లు ప్రారంభించవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో ట్రయల్ అనలిటిక్స్ అండ్ ఇన్సైట్స్ మేనేజర్ డాక్టర్ హరి కిరణ్ గెల్లేల, క్లినికల్ ట్రయల్ సపోర్ట్ మేనేజర్ డాక్టర్ థెరిసా మనస్వి, విజ్ఞాన్ ఫార్మసీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ పీ.శ్రీనివాస బాబు, కన్వీనర్ డాక్టర్ సతీష్ ఎస్. గొట్టిపాటి, ఆయా విభాగాల డీన్లు, అధిపతులు, కన్వీనర్లు, అధ్యాపక సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## ప్రతి కుటుంబంలో జనసేన సభ్యత్వం ఉండాలి : ఎమ్మెల్సీ హరిప్రసాద్



**గుంటూరు రూరల్ మేజర్ న్యూస్ :** రాష్ట్రంలోని ప్రతి ఒక్క కుటుంబంలో జనసేన పార్టీ సభ్యత్వం కచ్చితంగా ఉండాలని ఎమ్మెల్సీ పిడుగు హరిప్రసాద్ కోరారు. డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ఆధ్వర్యంలో కూటమి ప్రభుత్వం లో అన్ని వర్గాల ప్రజలు సంతోషంగా ఉన్నారని చెప్పారు. జనసేన పార్టీ ఉద్యమి సభ్యత్వ నమోదు, అవగాహన కార్యక్రమం ఏటుకూరు బైపాస్ లోని మేదూరి వారి మినీ ఫంక్షన్ హాల్లో శుక్రవారం సాయంత్రం జరిగింది. కార్యక్రమానికి హరిప్రసాద్ ముఖ్య అతిథిగా విచ్చేసి మాట్లాడారు. జనసేన పార్టీ నాయకులు కార్యకర్తలు ప్రతి ఇంటి తలుపు తట్టి సభ్యత్వంపై చొరవ చూపాలని అన్నారు. పార్టీ బలోపేతం కావాలంటే సభ్యత్వం ఒకటే మార్గం. ఏదో మొక్కుబడిగా సభ్యత్వం చేస్తే పనికిరాదు. సభ్యత్వంలో సత్తా చాటిన వారికి పార్టీలో తగిన గుర్తింపు ఉంటుంది. అలాగే పార్టీ పదవులు, నామినేటెడ్ పదవుల్లో వారికే తగిన ప్రాధాన్యం ఉంటుందని వివరించారు. రాబోవు మున్సిపల్, పంచాయతీ ఎన్నికల్లో జనసేన పార్టీ మార్క్ చూపించాలి. ప్రతి నియోజకవర్గంలో జనసేన పార్టీ సభ్యత్వం సంఖ్య ఇతరులను భయపెట్టేలా ఉండాలి. సభ్యత్వంలో వ్యాపారస్తులు, ఉద్యోగస్తులను, విశ్రాంత ఉద్యోగులను భాగస్వామ్యులు చేయాలని హరి ప్రసాద్ సూచించారు. సభ్యత్వం తీసుకున్న వారికి పార్టీలో ఒక మంచి గౌరవంతో పాటు గుర్తింపు కూడా ఉంటుందని పేర్కొన్నారు. జనసేన సభ్యత్వం తీసుకుంటే ఇన్సూరెన్స్ వస్తుంది అనే భావన చాలా మందిలో ఉంది. దయచేసి ఎవరూ ఆ దృక్పథంతో సభ్యత్వం తీసుకోవద్దు. సభ్యత్వం ఉన్న ఎవరూ కూడా ఇన్సూరెన్స్ తీసుకోకుండా ఉండాలని ఆ భగవంతున్ని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నానని హరి ప్రసాద్ అన్నారు. కార్యక్రమంలో జనసేన పార్టీ ఉమ్మడి జిల్లా అధ్యక్షులు గాదే వెంకటేశ్వర్రావు, పత్తిపాడు నియోజకవర్గ అధ్యక్షులు కొర్రపాటి నాగేశ్వరరావు, 16వ డివిజన్ కార్పొరేటర్ దాసరి లక్ష్మి దుర్గ, ప్రత్తిపాడు మార్కెట్ యార్డ్ చైర్పర్సన్ ఉమా, జనసేన పార్టీ నాయకులు ఆళ్ల హరి, చింతా శివ, కాటూరి శీను మాస్టారు, ఉప్పు రత్తయ్య, చింతా రేణుక రాజు, దేగల లక్ష్మణ్, త్రినాథ్ వివిధ మండలాల పార్టీ అధ్యక్షులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.


## ప్రైవేట్ విద్యా సంస్థల్లో ఉచిత అడ్మిషన్లు ప్రారంభం




**రొంపిచర్ల మేజర్ న్యూస్ :** రొంపిచర్ల మండలంలో ప్రైవేట్ విద్యా సంస్థల్లో విద్యాహక్కు చట్టం 2009 సెక్షన్ 12(1)సి ప్రకారం 2026-27 విద్యా సంవత్సరానికి ఉచిత అడ్మిషన్లు ప్రారంభమైనాయని ఎంఇఓ డి.బ్రహ్మేశ్వరరావు అన్నారు. స్థానిక బిసి కాలనీలో గల మండల విద్యా వనరుల కేంద్రం ఆవరణలో శుక్రవారం దీనికి సంబంధించిన పోస్టర్లను ఎంఇఓ బ్రహ్మేశ్వరరావు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రైవేట్ పాఠశాలల్లో వచ్చే విద్యా సంవత్సరం నుండి ఒకటవ తరగతిలో చేరేందుకు 25 శాతం ఉచిత అడ్మిషన్లు ప్రారంభమైనాయని అన్నారు. అనాథ పిల్లలకు, హెచ్ ఐవి బాధితులు, దివ్యాం గులకు 5శాతం, షెడ్యూల్ కులాలకు 10 శాతం, షెడ్యూల్ తెగలకు 4శాతం, బిసి, మైనారిటీ, ఓసి వర్గాల చెందిన పిల్లలకు 6శాతం వరకు ఉచిత అడ్మిషన్లు కల్పించటం జరుగుతుందని అన్నారు. బిసి, మైనారిటీ, ఓసి వర్గాల చెందిన గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న వారి కుటుంబ ఆదాయం సంవత్సరానికి రూ.1,20,000, పట్టణ ప్రాంతాల్లో ఉన్న వారి కుటుంబ ఆదాయం సంవత్సరానికి రూ.1,44,000 మించకుండా ఉండాలని అన్నారు. ఈ నెల 20నుండి వచ్చే నెల 10 వరకు గ్రామ సచివాలయాల్లో, ఇంటర్నెట్ సెంటర్లో, మండల విద్యాశాఖాధి కార్యాలయం, మీ సేవ కేంద్రాల్లో దరఖాస్తు చేసుకోవాలని అన్నారు. పూర్తి వివరాలకు తమ కార్యాలయంలో సంప్రదించాలని అన్నారు.

# ఆయేషా మీరా హత్య కేసులో జరగని న్యాయం

- సిబిఐ ఆధారాలు దొరకలేదనడం సిగ్గుచేటు
- పేదలకు న్యాయం జరగదనడానికి మీరా కేసు ప్రత్యక్ష సాక్ష్యం : ప్రజాసంఘాలు



**తెనాలి మేజర్ న్యూస్ :** గుంటూరు జిల్లా తెనాలి కి చెందిన బీఫార్మసీ విద్యార్థిని ఆయేషా మీరా హత్య కేసు 18 ఏళ్ల తర్వాత ప్రజాస్వామ్య దేశంలో అప్రజస్వామిక తీర్పుతో న్యాయం సమాధి చేసింది. హత్యకు గురైన ఆయేషా మీరా ఆమె తల్లిదండ్రులు చేసిన ఆర్తనాధాలకు ఆవేదనే మిగిలింది. కామాంధుల చేతుల్లో ముక్కుపచ్చలారని విద్యార్థిని హత్య కేసులు సిబిఐ అనుసరించిన విధానంపై యావత్ భారతదేశం సిగ్గుతో తలవంచుకుని, చదువుల తల్లికి వినమ్రంగా నివాళులర్పిస్తుంది. పేదలకు న్యాయం జరగదనడానికి నిదర్శనంగా ఆయేషా మీరా కేసు సాదృశ్యంగా ఉందని పలు ప్రజా సంఘాలు ఆరోపిస్తున్నాయి. ప్రస్తుత ఎన్టీఆర్ జిల్లా ఇబ్రహీంపట్నం మహిళా వసతి గృహంలో 2007 డిసెంబర్ 27వ తేదీన జరిగిన బీఫార్మసీ విద్యార్థిని ఆయేషా మీరా హత్య కేసులో న్యాయం కోసం ఎదురుచూసిన తల్లిదండ్రులకు అరణ్యరోధనే మిగిలింది. ఈ కేసులో ఆది నుండి అప్పట్లో అధికార పార్టీలో ఉన్న ఓ సీనియర్ నేత మనవడి పాత్ర నూరు శాతం ఉందని ఆరోపణలు వెల్లువెత్తాయి. కామాంధుడిని కాపాడేందుకు ఆనాడు అధికారంలో ఉన్న బడా నేతలు అందరూ కలిసి కేసును నీరుగారే ప్రయత్నం చేశారని విమర్శలు ఉన్నాయి. 2007 డిసెంబర్ 27వ తేదీ రాత్రి ఇబ్రహీంపట్నంలోని వసంతి గృహంలో ఆయేషా మీరా హత్యకు గురయ్యారు. అసలు నేరస్తులను తప్పించే ప్రయత్నంలో ముందుగా గురువిందర్ సింగ్ అలియాస్ లడ్డు అనే వ్యక్తిని పోలీసులు అదుపులో తీసుకొని ఫాలి గ్రాఫ్ పరీక్ష నిర్వహించారు. అనంతరం 2008 ఆగస్టు 17వ తేదీన నందిగామ పరిసర ప్రాంతానికి చెందిన అమాయకుడు సత్యం బాబును చూపించి అరెస్టు చేసి పోలీస్ స్టేషన్లో చిత్రహింసలు పెట్టి న్యాయస్థానానికి అప్పగించారు. న్యాయస్థానంలో పోలీసులు చూపిన నకిలీ నిజాలలో కోర్టు నమ్మి 2010 సెప్టెంబర్ 29వ తేదీన సత్యంబాబుకు జీవిత ఖైదును విధించారు. ఈ విషయంపై ఆయేషా మీరా తల్లిదండ్రులు శంషాద్ బేగం, ఇక్బాల్ భాష తమకు న్యాయం జరగలేదని న్యాయస్థానాల చుట్టూ ప్రభుత్వ కార్యాలయ చుట్టూ ప్రజా ప్రతినిధుల చుట్టూ కాళ్ల అరిగేలా తిరిగారు. కేసు పూర్తిస్థాయిలో పూర్తికాకముందే 2014 అక్టోబర్ నెలలో ఈ కేసుకు సంబంధించిన న్యాయస్థానంలో ఉన్న రికార్డు లు ధ్వంసం అయ్యాయి. రికార్డుల ధ్వంసం జరిగిన విషయంపై కేసు నమోదు చేసిన పోలీసులు 2018 వరకు కేసును సాగదీసి చివరకు ముగ్గురు ఉద్యోగులపై 2018 డిసెంబర్ 29వ తేదీన కేసు నమోదు చేశారు. 2014లో ఈ కేసు దర్యాప్తును సిట్ చేపట్టింది. తమకు న్యాయం చేయాలని కేసును సిబిఐకి అప్పగించాలని ఆయేషా మీరు తల్లిదండ్రులు న్యాయస్థానాన్ని ఆశ్రయించారు. వీరి వాదనలు విన్న న్యాయస్థానం 2018 29న కేసును అత్యంత ప్రతిష్టాత్మక దర్యాప్తు సంస్థగా చెప్పుకునే సీబీఐకు అప్పగించింది. 2018 లో దర్యాప్తు బాధ్యతలు తీసుకున్న సిబిఐ మూడు నెల క్రితం కోర్టుకు నివేదిక సమర్పించింది. ఈ విషయంపై ఆయేషా మీరా తల్లిదండ్రులు సిపిఐ ఇచ్చిన నివేదిక కాపీని తము కూడా ఇవ్వాలంటూ హైకోర్టును ఆశ్రయించారు. స్పందించిన హైకోర్టు దిగువ కోర్టులో తేల్చుకోవాలని సూచించింది. ఆ మేరకు విజయవాడలోని సిబిఐ న్యాయస్థానంలోనూ తల్లిదండ్రులు పిటిషన్ దాఖలు చేసినా నివేదిక ఇవ్వపోవడం గమనార్హం. సిబిఐ నివేదికలో ఏముందో తమకు తెలియకుండా దాచాల్సిన అవసరం ఏముందని వారు ప్రశ్నిస్తున్నారు. తమ మత విశ్వాసాలను కాదని కేసు విచారణకు సహకరించే ఉద్దేశంతో ఆయేషా శరీర భాగాలు అప్పగించామని నెల రోజుల్లో తిరిగి ఇస్తామని చెప్పి ఆరేళ్ల తర్వాత అప్పగిస్తున్నారని కన్నీరు మున్నీరయ్యారు. న్యాయం చేయమని 18 ఏళ్లు కాళ్లు అరిగేలా తిరిగితే ఆధారాలు దొరకలేదంటూ శకలాలు తెచ్చి చేతిలో పెడుతున్నారని బోరున విలపించారు. 18 ఏళ్ల అలుపెరుగని పోరాటంలో మాకు మిగిలింది కడుపు కోతేనని తల్లిదండ్రులు అంటున్నారు. యావత్ భారతదేశం ఆయేషామీరా హత్య కేసు తీర్పు కోసం ఎదురుచూస్తున్న తరుణంలో కనీసం నిందితుల ఆధారాలు కూడా దొరకలేదని సిబిఐ కోర్టుకు తెలియజేయడం సిగ్గుచేటని విమర్శలు వినిపిస్తున్నాయి. ఓ రాజకీయ నాయకుడి కుటుంబాన్ని కాపాడటం కోసం ముక్కు పచ్చలారని విద్యార్థిని బలి చేశారని ఆరోపణ వినవస్తున్నాయి. కావాలని దర్యాప్తులో కీలక వ్యక్తులను విచారించకపోవడం డిఎన్ఏ టెస్ట్ వంటివి నిర్వహించకపోవడం కేసును నీరుగార్చే ప్రయత్నానికి నిలువటవద్దంగా కనిపిస్తున్నాయని ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. ప్రస్తుతం సిపిఐ విచారిస్తున్న జగన్మోహన్ రెడ్డి కేసు, ప్రత్యూష కేసు, వివేకా హత్య కేసు లలో కూడా ఈ విధమైన దర్యాప్తులే జరుగుతున్నాయా అనే ప్రశ్నలు వినవస్తున్నాయి. ఆధారాలు దొరకలేదని నిస్సిగ్గుగా చెప్తున్నా పోలీస్ సిబిఐ అవమానంతో సిగ్గుపడాలని పలు ప్రజా సంఘాలు దుమ్మెత్తి పోస్తున్నాయి. దేశంలో పోలీసు వ్యవస్థ దర్యాప్తు సంస్థలు ఉన్నప్పటికీ కనీసం ఆధారాలు కూడా దొరకలేదని చెప్పడానికి మేము చేసిన పాపమేంటని తల్లిదండ్రులు శంషాద్ బేగం ఇక్బాల్ భాష లు అడుగుతున్న ప్రశ్నకు సమాధానం చెప్పేది ఎవరు. 18 ఏళ్లు కాలం గడిపి మాకు చేత కాదని చేతులు దులుపుకుంటున్న సిపిఐ వైనంపై దేశవ్యాప్తంగా విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఆయేషా మీరా కు మనసారా శ్రద్ధాంజలి ఘటించడం మినహా చేసేదేముంది అన్నట్లు ఉద్విగ్న స్వరంతో వీడ్కోలు పలుకుతుంది ప్రశ్నించి ఓడిపోయిన సమాజం.

# వాగ్దేవి డిగ్రీ కాలేజిలో అంతర్ కళాశాల మహిళా ఖో-ఖో పోటీలు






**నరసరావుపేట రూరల్ మేజర్ న్యూస్ :** నరసరావుపేట రావిపాడు రోడ్డు లో గల వాగ్దేవి డిగ్రీ కాలేజి నందు ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయ అంతర్ కళాశాలల మధ్య మహిళా ఖో-ఖో పోటీలు శుక్రవారం ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ పోటీలలో మొత్తం 13 జట్టులు పాల్గొన్నారు. మొదటి రౌండ్ పోటీలలో బాపట్ల ఆర్ట్స్, సైన్స్, చేబ్రోలు హనుమయ్య ఫార్మసి కళాశాల, చౌడవరం పోటీ పడగ పోటీలలో బాపట్ల ఆర్ట్స్, సైన్స్ కళాశాల 13-02 తేడాతో గెలుపొం దారు. ప్రభుత్వ మహిళా కళాశాల, గుంటూరు, తిరుమల ఆక్స్ఫర్డ్ మహిళా డిగ్రీ కళాశాల, పిడుగురాళ్ల మధ్య జరిగిన పోటీలో ప్రభుత్వ మహిళా కళాశాల, గుంటూరు 24-10 తేడాతో గెలుపొందారు. బాపట్ల మహిళా ఇంజినీరింగ్ కళాశాల, బాపట్ల, ఏ.ఎం రెడ్డి ఫార్మసీ కళాశాల, నరసరావుపేట జట్లు మధ్య జరిగిన పోటీలో బాపట్ల మహిళా ఇంజినీరింగ్ కళాశాల, బాపట్ల 14-13 తేడాతో గెలుపొందారు. ఈ పోటీలు ది.27, 28 వరకు జరుగుతాయి. 28-02-2026 న సౌత్ జోన్ అంతర్ విశ్వవిద్యాలయాల జట్టు ఎంపిక జరుగుతుంది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా పార్లమెంట్ సభ్యులు, నరసరావుపేట లావు శ్రీకృష్ణ దేవరాయలు పాల్గొని టోర్నమెంట్ ను ప్రారబించారు. ఈ సందర్బంగా ఎంపీ మాట్లాడుతూ క్రీడాల వల్ల విద్యార్దులలొ శారీరక, మానసిక వికసాన్నికలిగిస్తాయి. క్రీడలలో విద్యార్దులకు వివిద పోటీ పరీక్షలలో, ప్రభుత్వ ఉద్యోగాలలో రిసర్వేషన్ సౌకర్యం కాలదు అని వివరించారు. అదేవిధంగా ఈ కార్యక్రమ మునకు ముఖ్య అతిధులుగా డా॥ డి. సూర్య నారాయణ (యోగా కొ-ఆర్డినటర్), పి. నరసింహ రెడ్డి (డిఎస్ డిఓ పల్నాడు జిల్లా), డి. కోటేశ్వరరావు (ఖో-ఖో అసోసియేషన్ సలహధారుడు), ఆదిరెడ్డి సత్యనారాయణ (ఒలంపిక్ అసోసియేషన్ సెక్రటరీ),, కె. రాజేంద్ర ప్రసాద్ (ప్రిన్సిపల్ వాగ్దేవి డిగ్రీ కాలేజీ, ఛైర్మన్ ఆఫ్ ఆచార్య నాగార్జున విశ్వ విద్యాలయ అంతర్ కళాశాలల మహిళా ఖో-ఖో పోటీలు), చైర్మన్ కాట్ల రామకోటేశ్వరరావు, సెక్రటరీ, కరస్పాండెంట్ రాయల శ్రీనివాస రావు, డైరెక్టర్ ఓగూరి నాగేశ్వరరావు, తదితర కళాశాల వ్యాయా మ ఉపాద్యాయులు పాల్గొ న్నారని ఆచార్య నాగార్జున విశ్వవిద్యాల యు అంతర్ కళాశాలల మహిళా ఖో-ఖో పోటీల ఆర్గనైజింగ్ సెక్రటరీ డా॥ పి. రాజా మెర్సిన్ బాబు తెలిపారు. ఈ సంధర్భంగా వాగ్దేవి కాలేజీ విద్యార్దులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్ర మాలు విద్యార్దులను, అతిధులను ఎంత గానో అలరించాయి.



# విద్యార్థులకు కిట్స్ పంపిణీ చేస్తున్న వెంకట్రావు



**తాడేపల్లి మేజర్ న్యూస్ :** రాష్ట్ర ఐటీ, ఎలక్ట్రానిక్స్, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ ఆదేశాల మేరకు టిడిపి తాడేపల్లి పట్టణ అధ్యక్షులు వల్లభనేని వెంకట్రా వు ఆధ్వర్యంలో శుక్రవారం తాడేపల్లి ప్రభుత్వ పాఠశాలలోని 25 మంది విద్యార్థుని విద్యార్థులకు భారత స్కాట్ అండ్ గైడ్స్ సంబంధించిన యూనిఫాం కిట్స్ అందజేశారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు పరశ పోగు విమల్ కుమార్, అద్దంకి మురళి, బుర్ర ముక్కు వెంకట్ రెడ్డి, మండవ గోపాలరావు, కేళి వెంకటేశ్వరరావు, బండి సాంబిరెడ్డి, కొర్ర పాటి విజయకుమార్ తదితరులు పాల్గొన్నారు.

# నేడు ఎస్సీ, ఎస్టీలు, దివ్యాంగుల ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక



**నరసరావుపేట మేజర్ న్యూస్ :** నేడు (నాలుగో శనివారం) ఉదయం 10.00 గం.లకు నరసరావుపేట స్థానిక కలెక్టరేట్ లో ఎస్సీ, ఎస్టీలు, దివ్యాంగుల కోసం యథాతథంగా ప్రత్యేక ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక నిర్వహిం చటం జరుగుతుందని. ఈ కార్యక్రమాన్ని ఎస్సీ, ఎస్టీలు, దివ్యాంగులు వినియోగించుకోవాలని జిల్లా కలెక్టర్ కృతిక శుక్లా విజ్ఞప్తి చేశారు.

# టిట్కో, ఎన్టీఆర్ కాలనీల అభివృద్ధికి నిధులు మంజూరు

– ఎమ్మెల్యే డా॥చదలవాడ



**నరసరావుపేట మేజర్ న్యూస్ :** నరసరావుపేట నియోజకవర్గంలోని టిట్కో, ఎన్టీఆర్ కాలనీలలో వసతుల కల్పనకు ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించాలని నరసరావుపేట ఎమ్మెల్యే డా.ఎ.చదలవాడ అరవింద బాబు శాసనసభలో కోరారు. గత వైసీపీ ప్రభుత్వం పేదలకు గృహ నివాసాల కల్పనలో పూర్తిస్థాయిలో విఫలమైందని ఆయన పేర్కొన్నారు. టీడీపీ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత టిట్కో, ఎన్టీఆర్ కాలనీల అభివృద్ధికి ప్రాధాన్యత ఇస్తూ కొత్త రహదారుల నిర్మాణానికి శ్రీకారం చుట్టి ఇప్పటికే కొన్ని రోడ్లను పూర్తి చేసినట్లు తెలిపారు. ఈ కాలనీలలో ఇంకా అనేక ప్రాథమిక సదుపాయాలు అవసరము న్నాయని ఎమ్మెల్యే పేర్కొన్నారు. అంతర్గత రోడ్ల నిర్మాణం, మురుగునీటి కాలువలు ఏర్పాటు, డ్రైనేజ్ వ్యవస్థ మెరుగుదల వంటి పనులు అత్యవసరంగా చేపట్టాల్సిన అవసరం ఉందని శాసనసభ దృష్టికి తీసుకువచ్చారు. టిట్కో, ఎన్టీఆర్ కాలనీలలో నివసిస్తున్న పేద కుటుంబాల జీవన ప్రమాణాలు మెరుగుపడేలా రోడ్లు, మురుగునీటి కాలువలు, ఇతర కనీస వసతుల అభివృద్ధికి ప్రభుత్వం తక్షణమే నిధులు మంజూరు చేసి అవసరమైన సహాయ సహకారాలు అందించాలని ఎమ్మెల్యే డా.ఎ.చదల వాడ అరవింద బాబు కోరారు. నియోజకవర్గ అభివృద్ధి, పేదల సంక్షేమం కోసం తాను నిరంతరం కృషి చేస్తానని ఆయన తెలిపారు.

# విజయ్ కుమార్ కు నివాళులర్పించిన మాజీ ఎమ్మెల్యే గోపిరెడ్డి



**నరసరావుపేట మేజర్ న్యూస్ :** నరసరావుపేట పట్ట ణం లోని స్థానిక 5వ వార్డు లో పంగాలూరి విజయ్ కుమార్ అనారోగ్యం తో మరణిం చిన సంగతి తెలుసుకు న్న పల్నాడు జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్, నరసరావుపేట మాజీ శాసనసభ్యులు డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి విజయ్ కుమార్ పార్థివ దేహానికి నివాళుల ర్పించి వారి కుటుంబానికి తన యొక్క ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వార్డు ఇంచార్జిలు వైయస్సార్సీపి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

ఎన్.లక్ష్మినారాయణ, రీజనల్ మేనేజర్, ఫోన్ నెం. 63011 07116

# ఇఫ్తార్ విందులో పాల్గొన్న సమన్వయకర్త డాక్టర్ గజ్జల





**సత్తెనపల్లి , మేజర్ న్యూస్ :** పవిత్ర రంజాన్ మాస పర్వదినాన్ని పురస్కరించుకొని ముప్పాళ్ళ మండలం మాదల గ్రామంలో షేక్ మస్తాన్వలి ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందులో నియోజకవర్గ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త డాక్టర్ గజ్జల సుధీర్ భార్గవ రెడ్డి పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఇందారి నర్సింహారెడ్డి , రెండెద్దుల వెంకటేశ్వర రెడ్డి, తోడెందుల కిరణ్ కుమార్ , గోగుల ఆంజనేయులు , తదితరులు పాల్గొన్నారు.

# నేడు శ్రీ లక్ష్మీనరసింహ స్వామి (కొండ సింగరయ్య) వారి కళ్యాణమహోత్సవం



**మాచవరం, మేజర్ న్యూస్ :** మాచవరం మండలం పిల్లుట్ల శివారు శ్రీదేవి భూదేవి సమేత లక్ష్మీనరసింహస్వామి వారి (కొండ సింగరయ్య) కళ్యాణ వేడుకలు శనివారం మధ్యాహ్నం 12 గంటలకు కొండ దిగువున నిర్వహిస్తున్నట్లు దేవస్థాన కమిటీ తెలిపారు. స్వామి వారి కళ్యాణ వేడుకలకు ఆంధ్ర తెలంగాణ రాష్ట్రాల నుండి భక్తులు పెద్ద సంఖ్యలో హాజరవుతారని ఇప్పటికే కొండ దిగువున అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని దేవస్థాన కమిటీ తెలిపారు కళ్యాణం అనంతరం వేలాదిమంది భక్తులకు మహా అన్నదాన కార్యక్రమం ఉంటుందన్నారు. ఈ సందర్భంగా పిల్లుట్ల సింగరాయపాలెం తండా గ్రామస్తుల సహకారంతో దేవస్థాన కమిటీ ఆధ్వర్యంలో ఈ వేడుక నిర్వహిస్తున్నారు కళ్యాణ అనంతరం స్వామివారిని ప్రత్యేక వాహనంపై గ్రామ పురవీధుల్లో ఊరేగింపు నిర్వహిస్తారు అన్నారు. ఈ సందర్భంగా ప్రత్యేక విద్యుత్ ప్రభలతో పాటు స్వామివారికి మొక్కులు చెల్లించుకునేందుకు వేలాదిమంది భక్తులు హాజరవుతారన్నారు. మార్చి 1న ఆదివారం పిల్లోట్ల గ్రామంలో వసంత సేవ జరుగుతుందని తెలిపారు. అనంతరం శ్రీ వేణుగోపాల స్వామి దేవాలయంలోనికి స్వామి వారి ప్రవేశం ఉంటుందని వారు తెలిపారు.